నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 16 జులై 2024 | www.navatelangana.com

న్యాయవాదులకు హెల్త్ కార్డులు



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం న్యాయ వాదులకు జారీ చేసిన హెల్త్ కార్డులను సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్‌రెడ్డి సంగారెడ్డి న్యాయ వాదులకు సోమ వారం అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదులకు పర్మినెంట్ హెల్త్‌కార్డులు ఇవ్వాలని, న్యాయ వాదుల బీమా ప్రీమియం రూ.2,00,000ల నుంచి 5,00,000లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్, అశోక్, ఆంజనేయులు, నిజామోద్దీన్, వినోద్‌కుమార్, సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ పుష్ప

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం బీఆర్ఎస్ కార్పొరేటర్ పుష్ప నగేష్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప మరియు రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్లకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



నిర్మలా జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జైపాల్‌రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

టీజీఐఐసీ చైర్మెన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డిని రాష్ట్ర సచివాలయంలో ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లగూర్ల జైపాల్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోపటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు శ్రీహరి శివానందం, ఎంపీటీసీ దేవానంద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు కృష్ణ

నవతెలంగాణ-జహీరాబాద్



మొగుడంపల్లి మండల పరిధిలోని చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ రాజేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు కృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఝరాసంగం మండలంలో విధులు నిర్వహించి అందరి మన్ననలను పొందిన ఎస్ఐ రాజేందర్‌రెడ్డి.. చిరాగ్‌పల్లి స్టేషన్‌లో కూడా అదే విధంగా మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

అధిక వడ్డీ దోపిడిని అరికట్టాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ ప్రాంతంలో అధిక వడ్డీ దోపిడిని అరికట్టాలని.. వడ్డీ వ్యాపారుల నుంచి సామాన్య ప్రజలను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ ప్రాంతంలో వ్యవసాయం, శుభకార్యాలు, చదువులు, వైద్యం అవసరాల ఖర్చుల నిమిత్తం సామాన్య జనం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారన్నారు. దాంతో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చట్ట విరుద్ధంగా వడ్డీ వ్యాపారం నడుపుతూ సామాన్య ప్రజలు మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

'అమ్మ మాట.. అంగన్వాడీ బాట' ర్యాలీ



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో రెండున్నర ఏండ్ల వయస్సున్న పిల్లలందరని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని 'అమ్మ బాట.. అంగన్వాడీ బడి' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భ్రమరాంబ, జనాభాయ్, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్, ప్రేమరి స్కూల్ టీచర్ ప్రవీణ్ కుమార్, రవీందర్, ఆయలు. అడివమ్మా స్వరూప సీసీర్ సభ్యులు అశోక్ కుమార్ హరి, గ్రామ ప్రజలు యాదమ్మ, ఎలామ్మ, యేసేపు పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని హనుమాన్ విగ్రహానికి పూజలు



నవతెలంగాణ-కంగ్టి

వర్షాలు కురవాలని మండల కేంద్రమైన కంగ్టిలో సోమవారం హనుమాన్ విగ్రహానికి జలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి.. పెద్దబావి నుంచి బిందెలతో నీళ్ల తెచ్చి జలాభిషేకం చేసారు. వర్షాకాలంలో వానలు పడకపోతే.. ఈ దేవుడికి నీళ్ల పోస్తే తప్పకుండా వానలు పడతాయని ఈ ప్రజలు నమ్మకం. అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెబుతున్నారు. ఆ కార్యక్రమం అనంతరం అన్నదానం చేపట్టారు.

బోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం డివిజన్‌లోని కాకతీయనగర్ సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం కేంద్ర ప్రభు త్వం జలశక్తి మంత్రిత్వ శాఖ ద్వారా చుట్టూ ప్రక్కల ప్రదేశా ల్లో భూగర్భ జలాల నిలువ చెక్ చేసుకోవడానికి సెంట్రల్ గవర్నమెంట్ గ్రౌండ్ వాటర్ రీసెర్చ్ డిపార్ట్మెంట్ ద్వారా ఏర్పాటుచేసిన బోర్‌నుస్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ స్థానిక కాలనీ వాసులతో కలిసి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర బాబు, సంజీవ రెడ్డి, అమృత్‌సాగర్, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్, రమేష్ బాబు, ఉమాశంకర్, వెంకట్ రావు, మల్లేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీవీఆర్‌ఐటి కళాశాలలో అంతర్జాతీయ వర్క్‌షాప్ ప్రారంభం



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్‌ఐటి కళాశాలలో సోమవారం బీవీఆర్‌ఐటి డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసిటికల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వర్క్‌షాప్ ప్రారంభమైంది. డిఎన్ఏ, సిక్వెన్సింగ్ అనాలసిస్ అనే అంశంపై నిర్వహించే ఈ వర్క్‌షాప్ 27వ తేది వరకు కొనసాగుతుంది. ఈ వర్క్ షాప్ ప్రారంభోత్సవానికి జపాన్‌లో గల సాగా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ యూకియో కగానొ ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల మధ్య పరిశోధన సహకారం, పరిశోధన ప్రాజెక్టులు భారతదేశ, జపాన్ మధ్య డిఎన్ఏ, సిక్వెన్సింగ్ అనాలసిస్‌పై నిధుల పరిశోధన అవకాశాలపై ప్రసంగించారు. ఈ రకమైన పరిశోధనలు చాలా ముఖ్యమైనవని పరిశోధనలు సందర్భానుసారంగా ఔషధ రంగంలో నిరంతరాయంగా కొనసాగుతాయన్నారు. కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్. ప్రిన్సిపాల్ సంజయ్ దూబే. వైస్ ప్రిన్సిపాల్ రమేష్, మేనేజర్ బాపిరాజు, ఈవో అశోక్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వర్షాన్ని సైతం లెక్కచేయక..

కదం తొక్కిన అంగన్వాడీలు

అంగన్వాడీ ఉద్యోగులకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు కదం తొక్కారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించారు. జీ.ఓ నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని స్పష్టం చేశారు.

సంగారెడ్డి, జహీరాబాద్, ఖేడ్, మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ఎదుట నిరసనలు

నవతెలంగాణ-సంగారెడ్డి,జహీరాబాద్, నారాయణఖేడ్‌రూరల్, మెదక్ టౌన్, నర్సాపూర్

సంగారెడ్డి, జహీరాబాద్, ఖేడ్, మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పీఏలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, జహీరాబాద్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, ఖేడ్‌లో సీఐటీయూ డివిజన్ కన్వీనర్ రమేష్,మెదక్‌లో సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి బసవరాజు, నర్సాపూర్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణలు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు అనేక రకాల పనులు చేస్తూ ప్రభుత్వానికి సేవ చేస్తున్నా.. వారికి నేటికీ కనీస వేతనం రాని దుస్థితి ఉన్నదన్నారు. గతేడాది 24 రోజులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్‌కు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిం దన్నారు. కానీ ఈ ప్రభుత్వం మాత్రం 60 ఏండ్లు పైబడ్డ వారు జులై 1 నుంచి డ్యూటీకి రావొద్దని.. అలాగే టీచర్‌కు లక్ష, ఆయాకు రూ.50,000 ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉన్నదన్నారు. ఈ మేరకు తీసుకువచ్చిన జీ.ఓ 10ని వెంటనే రద్దు చేయాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు గ్రాడ్యుటీపై సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలన్నారు. నెలకు పెన్షన్ రూ.10000 ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, కోరారు. ఐసీడీఎస్ బలోపేతానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయకుండా బలవంతంగా ఇంటికి పంపిస్తే మరో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో యూనియన్ అధ్యక్షురాలు శశికళ, కార్యదర్శి మంగ నాయకులు జమున, సంగీత, ఏసు మని, భ్రమరాంబ, ఎం.యాదగిరి బాబురావు, జహీరాబాద్‌లో చంద్రకళ, రాధిక, స్వప్న, నాజిమా, ఖేడ్‌లో సీఐటీయూ నాయకులు సతీష్, మెదక్‌లో సీఐటీయూ మెదక్ జిల్లా నాయకురాలు బాలమణి, నాయకులు కె.మల్లేశం, నర్సాపూర్‌లో సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, మంజుల, సురేష్, రేణుకా, పుష్ప, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.













నిషేదిత గుట్కా, పాన్ మసాలా పట్టివేత

రూ.34,94,400 విలువ గల గుట్కా పాన్ మసాలా స్వాధీనం

నవతెలంగాణ-మునిపల్లి



ఓ డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న నిషేదిత గుట్కా, పాన్ మసాలాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. వాటి విలువ రూ.34,94,400గా ఉంటుందని వారు తెలిపారు. మునిపల్లి మండలంలోని బుదేరా పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రూపేష్ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

నమ్మదగిన సమాచారం మేరకు కంకోలు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీ చేపట్టగా.. బీదర్ నుంచి హైదరాబాద్ వెళుతున్న టీఎస్01యూఏ5009 అనే నెంబర్ గల డీసీఎంలో నిషేదిత గుట్కా, పాన్ మసాలా ప్యాకెట్లు లభ్యమయ్యాయి. కాగా వాటి విలువ రూ.34,94,400 ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ గుట్కా, పాన్ మసాలాను సంగారెడ్డితో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో విక్రయించే ందుకు తీసుకెళుతున్నట్టుగా తమ విచారణలో వెల్లడైందన్నారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాలైన గంజాయి, ఇతర డ్రగ్స్, రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా పాలు, ఇతర నకిలీ ఆహార పదార్థాల ఉత్పత్తికి పాల్పడితే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే వారి వివరాలను 8712656777 నంబర్‌కు అందించాలని.. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అంతేకాకుండా తగిన పారితోషికం కూడా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కొండాపూర్ వలయాధికారి చంద్రయ్య, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సీఐ, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

రూ.2.95 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు

నవతెలంగాణ-జోగిపేట



అందోల్-జోగిపేట మున్సిపల్‌లోరూ.2.95 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళకలు రూపొందించినట్టు మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జనరల్ ఫండ్, 14 ఫైనాన్స్, 15 ఫైనాన్స్ నుంచి సీసీరోడ్లు, సీసీ డ్రయినేజీలు, ఇతర పనుల కోసం ఎస్టిమేషన్స్ రూపొందించినట్లు తెలిపారు. వాటి నిర్మాణానికి కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. సమావేశంలో 27 అంశాలను పొందు పరిచాగా కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. డివైడర్ పై సెంట్రల్ లైటింగ్ మరమ్మతులు చేపట్టాలని చర్చించారు. వర్షకాలం నేపథ్యంలో స్పెషల్ సానిటేషన్ అన్ని వార్డుల్లో నిర్వహణ చేపట్టాలని తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేంద్ర గౌడ్, ఆకుల చిట్టిబాబు, శంకర్, కోరబోయిన నాగరాజు, హరికృష్ణ గౌడ్, దుర్గేష్, చందర్‌నాయక్, భారతి, పట్లోళ్ల రేఖ, మాధవి, భవాని, భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు ఎమ్‌డి. ఫైజల్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పిరామిల్ పరిశ్రమలో సీఐటీయూ విజయం పట్ల హర్షం



నవతెలంగాణ-సంగారెడ్డి

కోహిర్ మండలంలోని దిగ్వల్ పరిధిలో గల పిరామిల్ ఫార్మా పరిశ్రమల్లో సోమవారం జరిగిన యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల్లో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్‌పై సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ఘనవిజయం సాధించడం పట్ల సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి. సాయిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేసే సీఐటీయూను గెలిపించిన కార్మిక వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో మెరుగైన వేతన ఒప్పందాలు చేస్తూ కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ నిరంతరం పనిచేస్తున్నదన్నారు.

చుక్క రాములుకు ఘన స్వాగతం

నవతెలంగాణ-సదాశివపేట

పిరామిల్ ఫార్మా కంపెనీలో గెలుపు తర్వాత సదాశివపేట పట్టణానికి వచ్చిన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములుకు సీఐటీయూ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వీట్లు పంచుకుంటూ.. టపాకాయలు కాల్చారు. ఈ సందర్భ ంగా చుక్క రాములు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, సంక్షేమానికి సీఐటీయూ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. పిరామిల్ పరిశ్రమలో కార్మికులు సీఐటీయూను గెలిపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్, నాయకులు నర్సింలు, రాజయ్య, మల్లేశం, వేణుగోపాల్, శ్రీనివాస్, జనార్ధన్, మహేందర్ రెడ్డి, గౌస్, విజయ్, చందర్, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

కారు దిగి హస్తం గూటికి గూడెం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గూడెం, గాలి అనిల్ కుమార్
- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి



నవ తెలంగాణ- పటాన్ చెరు

కొన్ని రోజులుగా చర్చనీయాంశంగా మారిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ మారుతున్నారనే ఉహగాహనాలకు ముగింపు పలుకుతూ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తమ తమ సహచర ఘనంతో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తన అనుచర గణంతో కాంగ్రెస్ పార్టీలో చేరికతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా వర్గం అసహనంతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నీలం మధు ముదిరాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలు చేస్తే నిర్బంధిస్తారా?





నవతెలంగాణ-జహీరాబాద్

మేనిఫెస్టోను అమలు చేయాలని ఉద్యమాలు చేస్తే నిర్బంధిస్తారా? ఇది ఎక్కడి పాలన అని బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ఇన్చార్జి రాకేష్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు , డీఎస్సీ వాయిదా, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలని, నిరుద్యోగుల డిమాండ్ల కోసం తలపెట్టిన 'ఛలో సెక్రటేరియట్‌లో భాగంగా సోమవారం జహీరాబాద్ నుంచి హైదరా బాదుకు తరులుతున్న బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులను రాత్రికి రాత్రే అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ అరెస్టులను చూస్తుంటే రేవంత్ సర్కార్‌ది కేవలం పోలీసుల పాలనా అన్నట్టు అర్థమవు తున్నదన్నారు. నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే దాకా రోజుకో రకమైన నిరసనలు తెలుపుతమని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డికి నిరుద్యోగులు త్వరలోనే తగిన గుణపాఠం చెపుతారన్నారు. నిరుద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరు నెలల కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీ తలపించే విధంగా ఉందని ధ్వజమెత్తారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పక్క పార్టీ ఎమ్మెల్యేలను కొనుక్కోవడం తప్ప ప్రజాపాలన పైన చిత్త శుద్ధి లేదని ఇదే కొనసాగిస్తే యావత్ తెలంగాణ సమాజం, విద్యార్థులు చూస్తూ ఊరుకోరన్నారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్వీ జహీరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పంశురాం,అధికార ప్రతినిధి ఫయాజ్,రఘు తదితరులున్నారు.

పటపల్లి : 'ఛలో సెక్రటేరియట్‌లో పాల్గొనకుండా అర్ధరాత్రి తమను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ అందోల్ నియోజకవర్గం బీఆర్ఎస్వీ అధ్యక్షులు ఉద్ది నాగ రాజు అన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని పౌరహక్కులను కాలరాస్తున్నదని ఆరోపించారు. అప్రజాస్వామికంగా అరెస్టులకు పాల్పడిన ప్రభుత్వం.. నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహ స్థాపనకు రూ.25వేల సాయం

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని మక్తక్యసారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం మారుమూల గ్రామమైన మక్తక్యాసారం గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత ప్రయత్నించాలన్నారు. మండలంలో ఏ సామాజిక కార్యక్రమం చేపట్టిన, మండలంలోని ఏ నిరుపేదకుఇబ్బంది వచ్చినా తనవంతు సాయం చేయడానికి పీఎస్ఆర్ ఫౌండేషన్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మల్లేశం, మాజీ సర్పంచ్ విట్టల్, బీఆర్ఎస్ నాయకులు ఐదులాపురం బక్కన్న, అంజన్న, అంబేద్కర్ సంఘం నాయకులు కిష్టయ్య,నరేష్,సుభాష్, పిఎస్ఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్స్ ఒగ్గు మోహన్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చిమ్నాపూర్‌లో నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-సంగారెడ్డి

చిమ్నాపూర్ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై సోమవారం కౌన్సిల్ ఫర్ సిటిజన్స్ రైట్స్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ రికార్డ్స్ ఇన్స్పెక్షన్ స్టేట్ సెక్రటరీ ప్రభు, ప్రెస్ అండ్ మీడియా సెక్రటరీ ఎండి అహ్మద్‌లు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కంది మండలం చిమ్నాపూర్ గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ కార్యదర్శిపైన తక్షణమే పూర్తిస్థాయిలో గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలన చేసి అవినీతికి పాల్పడిన వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ అండదండలతో చక్రం తిప్పుతూ సర్పంచ్ పేరుతో, భర్త, కొడుకు పేరుతో గ్రామ పంచాయతీ చెక్కులతో రూ.18,61,394/-లకు పైగా ఎటువంటి ఆధారాలు లేకున్నా గ్రామ పంచాయతీ నిధులను డ్రా చేశారని ఆరోపించారు. లండన్‌లో ఉన్న సర్పంచ్ కొడుకు అకౌంట్‌కు, భర్త అకౌంట్ గ్రామ పంచాయతీ నిధులను మళ్లించారని వారు పేర్కొన్నారు. లండన్‌లో ఉన్న సర్పంచ్ కుమారుడిపై రూ.1,32,000ల విలువ చేసే చెక్కులను ఒకేరోజు మూడు చెక్కులను డ్రా చేయడం జరిగిందని వారు తెలిపారు. తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఏకమై గ్రామపంచాయతీని ఇష్టానుసారంగా విచ్చలవిడిగా గ్రామపంచాయతీ నిధులను ఇద్దరి పేర్ల పైన వారి కుటుంబ సభ్యుల పేర్లపైన గ్రామపంచాయతీ నిధులను ఖాళీ చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిసిఆర్ బృందం స్టేట్ అడ్వైజర్ కమిటీ సెక్రటరీ మణికంత, హైదరాబాద్ జోనల్ సెక్రెటరీ అశోక్ కుమార్ కాకర్ల, బృందం సభ్యులు మోహన్ దాస్, ప్రసాద్, అశోక్ ,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఎస్‌ఓ తీరే వేరు

నవ తెలంగాణ-టేక్మాల్



టేక్మాల్ కస్తూరిబా పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ఓ బాలమని తీరే వేరు. ఎస్ఓ గత 15 రోజుల నుంచి పాఠశాలకు రాకపోవడం విధిగా అటెండెన్స్‌ను రిజిస్టర్లు నమోదు చేసుకొని రికార్డులను సహితం తన తమ్మునిచే ఇంటికి తెప్పించుకొని తారుమారు చేసి తనదైన శైలిని ప్రదర్శిస్తుంది. ఇదేమని ప్రశ్నించిన విలేకరులపై ఆమె తమ్ముడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించారు. సోమవారం మండల కేంద్రమైన కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో, విధులు నిర్వహించే ఎస్ఓ తమ్ముడు కారులో రికార్డును తీసుకొని వచ్చి సిబ్బందికి అందిస్తుండగా విలేకరులు కెమెరాలలో ఆ ఫోటోలను బంధించారు. మీరెవరు ఈ రికార్డులు ఎక్కడికి తీసుకు వెళ్లారని ఆయనను ప్రశ్నించగా, మీరెవరు అడగడానికి అని హద్దులు మీరి మాట్లాడారు. ఎస్ఓ తమ్ముడు కూడా ఓ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయడం విశేషం. మెడికల్ లీవ్‌లో ఉన్న ఎస్ఓ బాలమని, రికార్డులను ఇంటికి తెప్పించుకొని సరి చేయాల్సిన పరిస్థితి ఏముందని అధికారులు వాపోతున్నారు. అక్రమాలు లేకుంటే ఇంటికి రికార్డులు ఎందుకు వెళ్తాయని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా కస్తూరిబాలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాలకు చెందిన వారినుంచి స్వయంగా అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి లో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్‌లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిర్వహణ చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణిలో ధరణి, రెవిన్యూ పెన్షన్, పంచాయతీ రాజ్, శిశుసంక్షేమ శాఖకు సంబంధించి మొత్తంగా 75 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ , మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, సంబంధిత జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందన 138 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్యశ్రీని పటిష్ట పరుస్తామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజలకు మరింత ధైర్యాన్ని, భరోసాను తమ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ పటేల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ రమేష్ చౌహన్, పండరి రెడ్డి, శ్రీకాంత్ మండల తదితరులు పాల్గొన్నారు.



ఖేడ్ సివిల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా సాయిలు

నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గ సివిల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది(ఏజీపీ)గా సాయిలును నియమిస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను న్యాయవాది అలిగే జీవన్, న్యాయవాదులు సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం న్యాయవాది అలిగే జీవన్ మాట్లాడుతూ.. ఖేడ్ మండలం మాధ్వర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబంలో న్యాయవాది సాయిలు జన్మించారన్నారు. ఎన్నో కష్టాలు అనుభవించి నేడు ప్రభుత్వ న్యాయవాదిగా ఎన్నికవడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, సీనియర్ న్యాయవాదులు మారుతీ రెడ్డి, భోజిరెడ్డి, లక్ష్మన్ రావు, నర్సింహా రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాదారం క్రషర్ల రద్దు కోసం కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం గ్రామ పంచాయతీ పరిధిలో గల కంకర క్రషర్లు, క్వారీలను రద్దు చేయాలని కోరుతూ మాదారం జేఏసీ కమిటీ ప్రతినిధులు కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా మైనింగ్ అండ్ ఇరిగేషన్ అధికారులకు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. జేఏసీ కమిటీ అధ్యక్షులు విజయ్‌గౌడ్, మాదారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, నాయకులు మాదారం గణేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామంలో గల కంకర క్రషర్లు, క్వారీలు ప్రజల పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా అనేకసార్లు ఈ సమ స్యపై అధికారులకు వివరించినట్టు చెప్పారు. అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, జేఏసీ అధ్యక్షులు విజయ్ గౌడ్, మాదారం గణేష్ లక్ష్మణ్ మహేందర్ గౌడ్ బృందం పాల్గొన్నారు.



ఎంపీకి సన్మానం.. వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్‌ను అంగన్వాడీ టీచర్లు శాలువాతో సత్కరించి.. అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కన్వీనర్ నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేసి.. అంగన్వాడీ టీచర్లను, ఆయాలను పర్మినెంట్ చేయాలన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సతీష్, అంగన్వాడీ టీచర్లు నాగేశ్వరీ, అనురాధ, వీణ, సుశీలమ్మ, భారతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు మైత్రి క్రికెట్ క్లబ్ కార్యనిర్వాహక కమిటీ ఎన్నిక





నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు మైత్రి క్రికెట్ క్లబ్ కార్యనిర్వాహక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని మైత్రి క్రికెట్ క్లబ్ లో జరిగిన సమావేశంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఎన్నికల నిర్వహకులు జిహెచ్ఎంసి అప్రూవల్ సివిల్ ఇంజనీర్ పివి రమణ, మాజీ తహసిల్దార్ సహదేవులు ఆధ్వర్యంలో క్లబ్ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రవీందర్ గిరి,ఉపాధ్యక్షుడిగా కే. రాజు, జాయింట్ సెక్రటరీగా ఇషాక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సుమన్, కోశాధికారిగా ఎస్. శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమణ, సహదేవులు మాట్లాడుతూ.. ఆరోసారి పట్లోళ్ల హనుమంత్ రెడ్డిని తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షు డిగా ఎన్నుకున్నట్టు తెలిపారు. గత ఐదు పర్యాయాలు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి మైత్రి క్లబ్ అభివృద్ధికి ఎన్నో సేవలు అందించారని, మైత్రి క్రికెట్ క్లబ్ తరపున క్రీడాకారులకు, క్రీడా అభిమానులకు ఉత్సాహాన్ని నింపుతూ అంతరాష్ట్ర మరియు అంతర్ జిల్లా క్రికెట్ పోటీలు నిర్వహించడంలో పట్లోళ్ల హనుమంత్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. దక్షిణ భారత రైల్వే ఉద్యోగిగా ఉంటూ రైల్వే శాఖకు సేవలు అందిస్తూ మిగిలిన తన సమ యాన్ని మైత్రి క్రికెట్ మైదానానికి కేటాయించి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో మైత్రి భవన నిర్మాణానికి ఎంతగానో కృషిచేశారన్నారు. రవీందర్ గిరి సైతం మైత్రి క్రికెట్ క్లబ్‌కు సేవలు అందించడమే కాకుండా స్థానిక ఏషియన్ పెయింట్ కంపెనీ ఉద్యోగిగా విరమణ చేసి క్లబ్ అభివృద్ధికి సేవలు అందిస్తూ అందరినీ కలుపుకుపోతూ జనరల్ సెక్రటరీగా అందరి మన్ననలను పొందాలన్నారు. ఈ సమావేశంలో క్లబ్ సీనియర్ క్రీడాకారులు యం.ప్రతాప్, నందకిశోర్, కె.ఎల్లయ్య, విజయ్ కుమార్, శిరాజోద్దీన్, అశోక్, యాదగిరి, కె.క్రిష్టారావు, కె.లక్ష్మన్, వి.శ్రీనివాస్, సీతా రాం, మల్లేశ్, చంద్రేఖర్, వినోద్ కుమార్, సమీర్, కె. అరవింద్,నవీన్, అబ్దుల్ హమీద్, వీరేశం, మునివర్ హుసేన్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీఆర్డీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లా వికలాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల మల్లేశం జన్మదిన వేడుకలు సోమవారం ఎన్పీఆర్డీ అందోల్ డివిజన్ ఆధ్వర్యంలో జోగిపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి మన్నే పోచయ్య, మారుతిలు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నూతన ఎస్ఐ సాయిలుకు సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నాగలిగిద్ద మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సాయిలును అంబేడ్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీ మ్, ప్రధాన కార్యదర్శి వై పండరి లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బైండ్లా కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షుడు నర్సింలు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా ప్రధా న కార్యదర్శి గౌస్‌చిస్తి, ఖేడ్ మండ లాధ్యక్షుడు అఖిల్, నాగల్గిద్ద మండ లాధ్యక్షుడు గణేష్, మనూర్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, రాష్ట్రకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తిరుగులేని కార్మిక నేత చుక్క రాములు

- రాష్ట్రంలోని మెజార్టీ పరిశ్రమల్లో అధ్యక్షునిగా ఎన్నిక
- తాజాగా పిరామిల్ ఫార్మాలో ఘన విజయం



నవతెలంగాణ-జహీరాబాద్

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు రాష్ట్రంలోనే ఓటమెరుగని కార్మిక నేతగా గుర్తింపు తెచ్చు కున్నారు. రాష్ట్రంలోని మెజార్టీ పరిశ్రమల్లో అధ్యక్షునిగా ఎన్నికై సత్తా చాటుతున్నారు. తాజాగా సోమవారం రోజున సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని పిరామిల్ ఫార్మా పరిశ్రమలో విజయ దుందుభి మోగించి.. తిరుగులేని కార్మిక నేతగా ఖ్యాతి తెచ్చుకున్నారు. మృదు స్వభావి, కక్ష సాధింపు లేని నాయకుడు, అజాతశత్రువు, కలుపుగోలు తనమే ఆయన్ను విజయ తీరాలకు చేర్చుతున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు.

రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో హ్యాట్రిక్ విజయాలు సాధించి.. కొత్త రికార్డులు సైతం నెలకొల్పుతున్నారు. చాలా సార్లు తన రికార్డులను తానే బద్దలు కొడుతున్నారు. కార్మికుల వేతన సవరణలో కూడా తమ రికార్డులను తామే బద్దలు కొడుతూ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. బొంబాయి వేతన చట్టాలంటూ జహీరాబాద్ ప్రాంతంలోని మహేంద్ర పరిశ్రమలో రెండుసార్లు హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. పరిశ్రమ లాభాల్లో సైతం కార్మికులకు వాటా అందించేలా యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నారు. దేశంలోనే ప్రఖ్యాతి చెందిన మహేంద్ర అండ్ మహేంద్ర పరిశ్రమలో ఒకసారి గెలిచిన నాయకుడు రెండోసారి ఓడిపోవడం జరిగేదు. కానీ అలాంటి పరిశ్రమలోనూ మొట్టమొదటిసారి చుక్క రాములు సారథ్యంలో సీఐటీయూ మూడోసారి విజయకేతనం ఎగురవేసింది. రాబోవు ఎన్నికల్లో కూడా మహేంద్రని మహేంద్ర పరిశ్రమలో సీఐటీయూదే ఘన విజయమని కార్మికులు చెబుతున్నారు. ఇందుకు ప్రతిపక్ష యూనియన్ కార్యకర్తలు భారీ సంఖ్యలో సీఐటీయూలో చేరడమే నిదర్శనమంటున్నారు. మహేంద్ర అండ్ మహేంద్ర యజమాన్యంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి.. న్యూ రిక్రూట్మెంట్ విధానాన్ని తీసుకువచ్చి కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు పరిశ్రమలో ఉద్యోగాలు ఇప్పించడంలో చుక్క రాములు తనకంటూ ఓ ముద్ర వేసుకున్నారు. అంతేకాకుండా కార్మికులకు బోనస్, టీఏ, డీఏలతోపాటు గతంలో ఉన్న యూనియన్లు రద్దు చేసిన కార్మిక సంక్షేమ చట్టాలన్నింటిని తిరిగి కార్మికులకు వర్తించే విధంగా అగ్రిమెంట్లు చేయించారు. ఇటీవలే మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్ ప్లాంట్‌లో జరిగిన ఎన్నికల్లో సైతం చుక్క రాములు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ పరిశ్రమలో గతంలో ఉన్న యూనియన్లు తాకట్టు పెట్టిన కార్మిక సంక్షేమ చట్టాలను తిరిగి తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేశారు. యూని యన్ల వైఫల్యంతో కార్మికులకు ఇచ్చిన నోటీసులన్నింటిని రద్దు చేయిస్తున్నారు. జిల్లాలోని బీర్ పరిశ్రమలో ఆరు పర్యా యాలుగా దిగ్విజయంగా అధ్యక్షుడిగా కొనసాగుతూ.. శాండ్విక్ పరిశ్రమలో 38 ఏండ్లుగా అధ్యక్షునిగా కొనసా గుతుండడం గమనార్హం. కిర్బీ పరిశ్రమలో ఆరేండ్లు, పెప్సీ పరిశ్రమలో 20 ఏండ్లు, సీబీఎల్ పరిశ్రమలో 24 ఏండ్లు, న్యూ ల్యాండ్ పరిశ్రమలో నాలుగేండ్లుగా అధ్యక్షుడిగా కొనసా గుతూ వస్తున్నారు. దేశంలోనే మరో పేరు ప్రఖ్యాతలు గాంచిన ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో అధ్యక్షుడిగా గెలుపొంది.. కార్మికులకు ఎన్నో సౌకర్యాలు సఫలీకృతమయ్యారు. తాజాగా పిరామిల్ ఫార్మా కంపెనీలో గెలుపుతో తన విజయ దుందుబి కొనసాగిస్తున్నారు.



భేల్‌ను సందర్శించిన షెడ్యూల్ తెగల జాతీయ కమిషన్ సభ్యుడు

నవతెలంగాణ-రామచంద్రాపురం

షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ గౌరవ సభ్యుడు జాటోతు హుస్సేన్ సోమవారం రామచంద్రాపురంలోని భేల్ పరిశ్రమను సందర్శించారు. భేల్ పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజా, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు.. హుస్సేన్‌ను ఘనంగా స్వాగతించారు. పరిశ్రమ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిఐఎస్ఎఫ్ సిబ్బంది గార్డ్ ఆఫ్ ఆనర్ ద్వారా హుస్సేన్‌కు గౌరవ వందనం సమర్పించారు. పరిశ్రమలోని ఉత్పత్తి కేంద్రాలను సందర్శించి మేనేజ్మెంట్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఎస్టీ అసోసియేషన్ సభ్యులతో సైతం ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా హుస్సేన్‌ను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భేల్ ఉన్నతాధికారులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

260 గ్రాముల హెరాయిన్ ముడి పదార్థం స్వాధీనం



నవతెలంగాణ-మునిపల్లి

నిషేధిత హెరాయిన్ తయారీలో వాడే పాపిస్ట్రా పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఎన్ఫోర్స్మెంట్ వలయాధికారి గాంధీ నాయక్ తెలిపారు. మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద సోమవారం వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఈ నేపథ్యంలో రాజస్థాన్ నుంచి హైదరాబాద్ వెళుతున్న బస్సును తనిఖీ చేయగా.. బస్సులో అనుమానా స్పదంగా ఉన్న ప్రయాణికిడి వద్ద హెరాయిన్ తయారీలో ఉపయోగించే పాపిస్ట్రా పౌడర్ అనే 260 గ్రాముల ముడి పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ ముడి పదార్థాన్ని కిలో 50 వేలకు చొప్పున తీసుకువచ్చి మూడు వేలకు 50 గ్రాముల చొప్పున లారీ డ్రైవర్లకు విక్రయిస్తున్నట్టు తమ పరిశీలనలో వెల్లడైనట్టు గాంధీనాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ అలీం, కానిస్టేబుల్ లో కరీం, వినయ్, వివేక్, ఉమ పాల్గొన్నారు.

'హుడా పార్కు'లోని అక్రమ ఇండ్లను తొలగించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

'అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలో గల సర్వే నంబర్‌లు 126, 127, 128, 129, 130, 135, 136, 137, 152 మరియు 152 హుడా లే అవుట్ పార్కు స్థలంలో అక్రమంగా 4 ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని.. ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి ఇదే విషయంపై గతంలో రెండుసార్లు ఫిర్యాదు చేసినా.. కమిషనర్ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అందుకే చక్రపురి కాలనీలో జరుగుతున్న అక్రమాలను జిల్లా కలెక్టర్‌కి దృష్టికి తీసుకు వచ్చినట్టు చెప్పారు. అప్రూవల్ లేఔట్ లోని పార్క్ స్థలాన్ని పరిశీలించి.. పార్కులోకి చొరబడి కడుతున్న నాలుగు ఇండ్లను కూల్చివేసి అక్రమంగా కట్టడాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



రైతుల భూములు రైతులకే ఇవ్వాలి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని సర్వే నెంబర్1లో టీజీఐఐసీ, హెచ్ఎండిఏ లే అవుట్‌ను రద్దు చేసి.. భూముల సాగు కోసం రైతులకు పొజిషన్ చూపించాలని తహసీల్దార్ బిక్షపతికి పలువురు రైతులు సోమవారం వినతి పత్రం అందజేశారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతుల నుంచి పరిశ్రమల పేరిట హెచ్ఎండిఏ లేఅవుట్ పేరిట తీసుకున్న భూములను వెంటనే రైతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయాలంటూ అధికారుల చుట్టూ తిరిగి అనేక వినతి పత్రాలు అందజేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఈ సమస్యపై కోర్టును కూడా ఆశ్రయించినట్టు చెప్పారు. కాగా ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేసేందుకు అధికారులు స్పందించాలని వారు కోరారు. గతంలో గ్రామ భవిష్యత్తు అవసరాల నిమిత్తం మిగులు భూమి 20 ఎకరాల భూమి తీయడం జరిగిందని.. సదరు భూమి గ్రామంలో ఉన్న ప్రతి రేషన్ కార్డుదారుకి 120 గజాల స్థలం చొప్పున కేటాయించాలని రెవెన్యూ అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం సర్వేనెంబర్ 1 బాధిత రైతాంగం జిన్నారం మాజీ.ఎంపీటీసీ పొట్టి భాస్కర, కోరబోయిన నరేష్, మేదరివిట్టల్, వై. నరేందర్, కడాని వెంకటేష్, జంగోని దుర్గయ్య, దోమడుగు రమేష్, గోకర వెంకటేష్ గౌడ్ ,కోటేష్ గౌడ్, మెదరి రాములు, రామచందర్, పుట్టి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో రక్తదానం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి అత్యవసర సమయంలో ఆత్మకూర్ గ్రామ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. సదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన జగంపేట శివకుమార్ బ్రెయిన్ ట్యూమర్ సమస్యతో ఎమ్మెన్నార్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. శివకుమార్ ఆపరేషన్ కోసం ఏబి పాజిటివ్ రక్తం 4 యూనిట్లు కావాలని వైద్యులు తెలుపగా..బాధితుడి కుటుంబ సభ్యులు ఆత్మ కూర్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు తమ్మలి రవిని సంప్రది ంచారు. ఆయన వెంటనే ఆత్మకూర్ గ్రామానికి చెందిన అయ్యగారి మల్లికార్జున్ స్వామి, కొండాపురం వికాస్, జోగు రవి, గందే రాజుకు సమాచారాన్ని అందజేశారు. దాంతో వారు వెంటనే ఎంఎన్ఆర్ హాస్పిటల్‌కి వెళ్లి రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. రక్త దాతలు మాట్లాడుతూ..రక్తదానం ప్రాణ దానంతో సమానమన్నారు. రక్తదానం చేస్తే ఎక్కడ బలహీనపడుతామో అని అనుకుంటారని.. అది తప్పు అన్నారు. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రక్త దానం చేస్తే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. మల్లికార్జున్ స్వామి 4వ సారి, జోగు రవి 8వ సారి, గందే రాజు 5వ సారి, కొండాపురం వికాస్ మొదటి సారి రక్త దానం చేశారు. రక్తదానం చేసిన వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మలి రవి, గొంగులూరి సుభాష్, కపిల్ నరేష్, కల్లపల్లి రాజ శేఖర్, నాయికోటి ప్రభు లింగం, అయ్యగారి భద్రయ్య స్వామి పాల్గొన్నారు.



మొదలైన మొహరం సంబురం

నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాల్లో మొహర్రం సంబురం మొదలైంది. ఇప్పటికే పీర్ల దర్గాలు ఏర్పాటయ్యాయి. నేటి నుంచి మూడ్రోజుల పాటు ఈ పండుగ ఘనంగా జరగనున్నది. పీర్ల ఊరేగింపులో భాగంగా చుట్టుపక్కల గ్రామాల దూది పీర్లు వస్తాయి. టేకుర్‌లో జరిగే పండుగకు జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్, హైదరాబాద్ పట్టణాలతో పాటు నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. కాగా పండుగలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జహీరాబాద్ రూరల్ సీఐ నహిమొద్దీన్ ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్ఐలు, 20 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.



బోధ వ్యాధి నివారణ కోసం శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ ఫైలేరియా నియంత్రణలో భాగంగా బోధ వ్యాధి నివారణకు, మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం కోసం 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, వాటి ఉపకేంద్రాల సిబ్బంది, వైద్యాధికారులకు సన్నాహక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ శిరీష పాల్గొని సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్ఓ డాక్టర్ జి. గాయత్రి దేవి మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో చేసిన సర్వేల ఆధారంగా ఫైలేరియా వ్యాధికి కారణమైన మైక్రోఫైలేరియా ఆనవాళ్లను ఐదేండ్ల పిల్లల్లో గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించిన ప్రాంతాలను గుర్తించి మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా డీఈసీ ఆల్బెండజోల్ ఐవర్ మెక్టిన్ అనే మందులను రెండేండ్లు దాటిన అందరికీ కూడా ఆగస్టు 10వ తేదీన ఇవ్వడం జరుగుతుందన్నారు. కాబట్టి పటాన్చెరు, బానూరు, గుమ్మడిదల, కానుకుంట, బొల్లారం, జిన్నారం, రామచంద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ప్రజలు ఈ మందులను తీసుకోవడం ద్వారా ఫైలేరియా వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చు అన్నారు. ఈ ఫైలేరియా వ్యాధి దోమల వల్ల ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందన్నారు. పరిసరాల పరిశుభ్రత, మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమలు పెరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని పూడ్చివేయడం.. ప్రతీ శుక్రవారం డ్రైడేను పాటించి దోమల పెరుగుదలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో జిల్లా మలేరి యా అధికారి డా.ప్రవీణ్ కుమార్, శ్రీరాం, సుధాకర్ పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా గత ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అండడగా నిలిచిందన్నారు. అయితే గత ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తే.. తాము అధికారంలోకి వచ్చాక లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలికారన్నారు. కానీ అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా.. తులం బంగారం కాదు కదా.. ఉన్న లక్ష రూపాయలను కూడా ఇవ్వట్లేదని ఎద్దేవా చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో సుమారు 600 మంది లబ్దిదారులు ఉండగా.. ఇంత వరకు చెక్కులు ఇవ్వడం లేదన్నారు. చెక్కులు వచ్చినా.. అవి సకాలంలో ఇవ్వకపో వడంతో చెక్కుల కాల పరిమితి దాటి చెల్లకు ండా పోయాయన్నారు. ఇది ఎవరి తప్పు అధికా రులదా, ప్రజాప్రతినిధులదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు జాప్యం చేయకుండా లబ్దిదారులకు వెంటనే చెక్కులు పంపిణీ చెయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్దిదారులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నైపుణ్య దినోత్సవం

నవతెలంగాణ-రామచంద్రాపురం

నేటి బాలలే రేపటి బావి పౌరులు అని.. యువత కళలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి జీవితాన్ని సుఖతరం చేసుకోవాలని 03 రీజియన్ చైర్మెన్ లయన్ కరుణాకర్ గౌడ్ అన్నారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామచంద్రాపురంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అమీన్పూర్ ఆధ్వర్యంలో పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కళలలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ కరుణాకర్ గౌడ్ హాజరై యువకుల్లో నైపుణ్యాన్ని పెంచుకొనుటకు గల పద్దతులను వివరించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ క్లబ్ అధ్యక్షులు కృష్ణ గౌడ్, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సిద్ధరాములు, జోన్ చైర్మెన్ లయన్ వెంకటేశం, డిస్ట్రిక్ట్ చైర్మెన్ రమణ, సభ్యులు లింగం , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





జహీరాబాద్‌లో 24 గంటల నుంచి ముసురు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోనే కోహిర్, మొగుడంపల్లి, నాల్కల్, ఝరాసంగం, జహీరాబాద్ మండలాల్లో గత 24 గంటల నుంచి ముసురు పడుతున్నది. దాంతో ప్రజలు బయటికి రావడానికి భయపడుతున్నారు.ముసురు కాకుండా మంచిగా వర్షం పడి.. చెరువులు, కుంటలు నిండితే బాగుండని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ ముసురు పట్ల విద్యార్థులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలను పాఠశాలకు పంపించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలల్లో ఉండకూడదని హెచ్చరిస్తున్నారు.

ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభ



నవతెలంగాణ-నిజాంపేట్

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం రోజున ఉపాధి హామీ పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు పనులు చేశారు. ఈ పనులకు ఖర్చు కాగా వీటికి సంబంధించిన రికార్డులను తీసుకొని నగరం గ్రామంలో గత మూడు రోజులుగా పనిచేసిన కూలి కుటుంబాలను కలుస్తూ పనిచేసిన పనులు పరిశీలించి ఈరోజు గ్రామసభ నిర్వహించారు. తనిఖీలు గుర్తించిన అంశాలను గ్రామ సభలో చదివి వినిపించారు. ఈనెల 18న మండల కేంద్రంలో ప్రజావేదిక కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ ఎస్ఆర్‌పి రమేష్, జీవన్, గ్రామ కార్యదర్శి నర్సిములు, టెక్నికల్ అసిస్టెంట్లు రవితేజ, సిఓలు అనిల్ శ్రీధర్, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

మెదక్

మంగళవారం | 16 జూలై 2024 | www.navatelangana.com

అంగన్వాడిలో నాణ్యమైన విద్యను అందించాలి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అల్లాదుర్గం సీడీపీఓ హేమ, భార్గవి అన్నారు. సోమ వారం రైతు వేదికలో అంగన్వాడి టీచర్లతో నిర్వ హించిన ప్రాథమిక విద్య శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి టీచర్లు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు పూర్వ ప్రాథమిక విద్యను కూడా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటాలి

ఏపీఓ రాజేశ్వర్ గౌడ్



నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర వన మహోత్సవం కార్య క్రమంలో భాగంగా సోమ వారం నార్సింగి మండ లంలోని జప్తి శివనూర్, భీమ్రావుపల్లి, నార్సింగిలలో మొక్కలు నాటారు. ఇంచార్జీ ఏపీఓ రాజేశ్వర్ గౌడ్ తెలిపారు. మండలంలో 34,500 మొక్కలను నాటాలని లక్ష్యంగా పేర్కొన్నారు. అందులో భాగంగా రెవెన్యూ ప్లాంటేషన్ ప్రారంభించారు. జప్తి శివనూర్, భీమ్రావుపల్లి గ్రామాలలో ప్రతి ఇంటికి ఐదు పండ్లు, పూల మొక్కలు అందజేచారు, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జామ, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, గులాబి మొక్కలు లాంటి పలు రకాల మొక్కలు పంపిణీ చేయడానికి సిద్దంగా ఉన్నాయన్నారు. హరిత తెలంగాణ కోసం ప్రజలు తమ వంతు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని పరి రక్షించు కోవాలని కోరారు.

మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాలి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలని నారా యణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. హరితహారం కార్యా క్రమంలో భాగంగా సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, తహసీల్దా గ్రేసీ బాయ్, ఎస్సై శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు నాయకులు, ఆర్యన్ సంతోష్ కుమార్, నారాగౌడ్, దాచా సంగమేశ్వర్, అలుగుల సత్యనారాయణ, సుభాష్ గౌడ్, అంజిరెడ్డి సంగయ్య, అంజిరెడ్డి ప్రధానోపాధ్యాయులు విట్టల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కూలిన స్థంభం.. విద్యుత్ సరఫరాలో అంతరాయం



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో శని, ఆదివారాలలో కురిసిన వర్షానికి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి విద్యుత్ స్థంభం పడి పోయింది. స్థంభం కూలడం వల్ల ఆదివారం రాత్రి 2 గం నుంచి సోమవారం ఉదయం 10 గం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. సమస్యపై స్పందించిన విద్యుత్ ఏ.ఈ సీహెచ్ స్వామి సిబ్బందిను పంపి సోమవారం ఉదయం తాత్కాలిక మరమ్మత్తులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరింప చేసారు. అనంతరం కూలిన స్థంభం స్థానంలో నూతన స్థంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించారు. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కలగడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురి అయ్యారు.

నిజాంపేటలో బోనాల పాట షూటింగ్




నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో స్థానిక రేణుకమాత దేవాలయం వద్ద ఫోక్ సింగర్, నిర్మాత, డైరెక్టర్ లింగాల యాదగిరి ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పాట షూటింగ్ చిత్రీకరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆషాడ మాసం బోనాలకు ప్రత్యేకమైనదని వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానన్నారు. అలాగే కొరియోగ్రాఫర్‌గా గంగా శ్రీకాంత్, కెమెరామెన్ జీవన్ బట్టు, శ్రీకర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చెల్మెడ గ్రామానికి చెందిన బాజే లావణ్య భర్త గణేష్ అనే మహిళ అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేయడానికి స్కూటీపై వస్తు తూప్రాన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలవగానే వెంటనే మైనంపల్లి హన్మంతరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన లావణ్యకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నందున వారి భవిష్యత్తు కోసం ఒక లక్ష రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి మీతురాలి భర్త గణేష్‌కు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా మైనంపల్లి వాణి అందజేశారు. చేసారు.

మానవసేవే మాధవసేవ

మాధవ నంద సరస్వతి

నవతెలంగాణ-పాపన్నపేట



మానవులకు సేవ చేయడంలోనే నిజమైన భక్తి ఉందని, రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. సోమవారం పాపన్నపేట మండలంలోని నాగుసానిపల్లి గ్రామం పరిధిలోగల శ్రీ ఉమా కేదారేశ్వర క్షేత్రం వద్ద ప్రతి నెల జరిగే పూజా కార్యక్రమంలో రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు మాట్లాడుతూ దైవచింతనతో నిరంతరం భగవంతుని పూజించడం వల్ల సకల సంతోషాలతో పాటు జీవిత శైలిలో మార్పు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, రామ్ శర్మ, శ్యాంసుందర్ శర్మ భక్తులు ఇంద్రసేనారెడ్డి, పార్థ నర్సింలు గుప్తా, ఎర్రం రవీందర్ సెట్, బెజగం రవీందర్ సెట్, యావన్నాసెట్, నారాయణ సెట్, హరికుమార్, సాయిబాబా మహేందర్ సెట్, దీపక్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పంట వరిపైనే రైతుల ఆసక్తి





నవతెలంగాణ-తూప్రాన్

మండల వ్యాప్తంగా భౌగోళిక విస్తీర్ణం 27,975 ఎకరాలు భౌగోళిక విస్తీర్ణం ఉండగా, ఇందులో 26,061 ఎకరాల వ్యవసాయ భూమి సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. మండలంలో గత సంవత్సరం 9700 ఎకరాల్లో వరి పంటను ప్రధాన పంటగా సాగు చేయగా, ప్రస్తుత సంవత్సరం 10,500 ఎకరాలలో ప్రధాన పంటగా వరి పంటను సాగు చేస్తున్నారని అధికారులు అంచనా వేశారు. మొక్కజొన్న 550 ఎకరాలు, స్వీట్ కార్న్ 165 నుంచి 200 ఎకరాలు, అన్ని రకాల కూరగాయ పంటలు 450 నుంచి 500 ఎకరాలు, ప్రత్తి పంట 350 ఎకరాలు, గడ్డి జాతి విత్తనాల పంట 25 నుంచి 40 ఎకరాలలో సాగు చేస్తున్నారు.

137 మి.మీ.ల వర్షపాతం

మండల వ్యాప్తంగా గత జూన్ నెల వరకు సాధారణ వర్షాపాతం 100.5 మిల్లీమీటర్లుగా నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు 137.00 మిల్లీమీటర్లుగా వర్షపాతం నమోదు అయింది.

యాసంగికి 8.68 కోట్లు

రైతుబంధు పథకం ద్వారా యాసంగి పంటకు 10,790 మంది రైతులకు రూ.8.68 కోట్ల పెట్టుబడి సాయం అందింది. అదేవిధంగా మండల వ్యాప్తంగా పీఎం కిసాన్ పథకం ద్వారా 4800 మంది రైతులకు పూర్తి సంవత్సరకాలంలో రూ.2.88 కోట్లు చెల్లించారు. మండల వ్యాప్తంగా రైతులకు 5 లక్షల చొప్పున అందించే రైతు బీమా పథకం ద్వారా రూ.13.25 లక్షలను అందించారు.

సాంకేతిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

తూప్రాన్ ఏవో గంగమల్లు



మండలంలో రైతులకు సాంకేతిక వ్యవసాయ పద్దతులపై రైతులకు అవగాహన కల్పించాము. తూప్రాన్, గుండ్రెడ్డిపల్లి క్లస్టర్లలో క్లస్టర్‌కు 20 ఎకరాలు చొప్పున 40 ఎకరాల్లో, ఒక క్లస్టర్‌కి ఐదుగురి రైతులను ఎంపిక చేసి, 2 క్లస్టర్లలో కలిపి మొత్తం 10 మంది రైతులను ఎంపిక చేసి నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించే విధంగా చర్యలు తీసుకున్నాము. అధిక దిగుబడులు, ఉత్పత్తిని సాధించే విధంగా, అధిక ఉత్పత్తి శాతాన్ని పెంచడానికి అధునాతన వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలను పండించే విధంగా శిక్షణ ఇస్తున్నాము. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయంపై మోడరన్ పద్దతులను నేర్పించడం కోసం నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నాము. ప్రతి మంగళవారం గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు ఉచిత శిక్షణ ఇస్తున్నాము. ఈ శిక్షణ పూర్తి చేసిన రైతులను భవిష్యత్తులో ఫార్మర్ ఆఫీసర్‌గా తయారు చేయడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందన్నారు.

జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

- వన మహోత్సవంలో జిల్లా ప్రజలు భాగస్వామ్యం కావాలి
- ఇంటింటికి మొక్కల పంపిణీ చేయాలి
- చెట్లను నాటి పరిరక్షిస్తేనే ప్రకృతిని రక్షించినట్లు
- భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటి రక్షించాలి
- వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

వన మహోత్సవంలో జిల్లా ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లాలలో 34 లక్షల మొక్కలు నాటడమే ముఖ్యంగా కృషి చేస్తామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వన మహోత్సవంలో మెదక్ జిల్లా ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అందులో 15 లక్షల మొక్కలు నాటారని మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు. ఆవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా, ఇరిగేషన్ స్థలాలలో, చెరువులు, నదులలో, అటవీ భూములలో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు.చెట్లను నాటడమే కాకుండా, వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసం చెట్లనాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లుగా ఆయన పేర్కొన్నారు. మన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలాన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా అటవీ అధికారి రవికుమార్, డిఆర్‌డిఏ శ్రీనివాసరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

రీజినల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

- కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రీజినల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్‌కు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు భూ నిర్వాసితులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డు వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి వివరించాలని కోరారు. గతంలో రెడ్డిపల్లి గ్రామంలో మొదటగా కాలేశ్వరం ప్రాజెక్టుకు, హై టెన్షన్ వైర్లకు, కొండపోచమ్మ కాలువకు భూములు కోల్పోయారని ప్రస్తుతం రీజనల్ రింగ్ రోడ్ వల్ల గ్రామంలోని అనేక మంది రైతులు పూర్తిస్థాయిలో భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, కొల్చారం మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్, శివంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్, అశోక్ గౌడ్, రైతులు నిరంజన్, శేఖర్, సత్యనారాయణ, దయాకర్, నాగేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆర్టీసీ, విద్య, డిఆర్‌డిఓ, ఆరోగ్య, పంచాయతీ, వ్యవసాయ, పౌరసరఫర, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల పనితీరును శాఖల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతు ఆర్టీసీలో ప్రయాణికుల సౌకర్యాలను, బస్సు డిపోలలో పరిశుభ్ర కార్యక్రమాలను, ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఎంతమంది మహిళలకు లబ్ధి చేకూరిందో అడిగి తెలుసుకున్నారు. డిఆర్డిఓ అధికారులను మహిళలకు స్వయం సహాయక గ్రూపులకు అందించే సహాయ కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. విద్యాశాఖ పై మాట్లాడుతూ జిల్లాలో పాఠశాల పున: ప్రారంభం తర్వాత విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనము, పుస్తకాల పంపిణీ, ఏకరూపదుస్తుల పంపిణీ వాటి వివరాలను పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశాఖ పై జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాపించకుండా తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. పంచాయతీ శాఖపై గ్రామస్థాయిలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు, త్రాగునీరు కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖను జిల్లాలో వ్యవసాయ స్థితిగతులు, వర్ష ప్రభావం, రైతు భరోసా, ఎరువులు, విత్తనాలు, విద్యుత్తు ఇలాంటి వివరాలను తెలుసుకున్నారు. పౌర శాఖ అధికారులను రేషన్ బియ్యం, గ్యాస్ సరఫరాలపై ఆరా తీశారు.అటవీ శాఖ అధికారులతో జిల్లాలో నాటే మొక్కల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, అటవీ అధికారి రవికుమార్, పంచాయతి అధికారి యాదయ్య ఆర్టీసీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి





నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షేక్ కరీం తెలిపారు. మండల పరిధి గ్రామాల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని, మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. తమ పరిధిలోని సమస్యలు త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. పెద్ద సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కార సౌలభ్యం కోసం మండల తహశీల్దార్ కార్యాలయాలలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని, సమస్యల పరిష్కారం కోసం ఇప్పుడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళాల్సిన అవసరం లేదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. సోమవారం ఎలాంటి ఫిర్యాదులు అందలేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ కరీం, డిప్యూటీ తహశీల్దార్ అనూష, ఆర్.ఐ నవీన్ రావు, ఏ.ఈ.ఓ దివ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హవేలీ ఘనపూర్ తహసిల్దార్ నారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రైతుల నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నారాయణ మాట్లాడుతూ మండల పరిధిలోని శమ్నాపూర్, లింగసానిపల్లి గ్రామాలకు చెందిన రైతులు భూ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారని తెలిపారు. మొదటిసారి ప్రభుత్వ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించడం పట్ల మండల ప్రజలకు తెలవదాని, గ్రామాలలో అధికారుల ద్వారా ప్రజలకు ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ విషయం ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దవర్ అబేద్, మండల సర్వేయర్ రమేష్ , సిబ్బంది నర్సింలు. సంతోష్. రోశయ్య. ఉన్నారు.

ప్రజా సమస్యలపై జవాబుదారిగా పని చేయాలి

- పజావాణిలో 144 దరఖాస్తులు
- స్వీకరించిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజా సమస్యలపై అధికారులు జవాబుదారిగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ప్రజావాణిలో ఏఏ శాఖ వద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయో తెలుపాలని ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు ధరణి-43, పెన్షన్స్-12 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు- 18. ఇతర దరఖాస్తులు.-71 మొత్తం 144 దరఖాస్తులను స్వీకరించామని, త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో. ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్ మహేందర్





నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజల సమస్యల పరిష్కారాన్ని కోసమే ప్రజావాణి కార్యక్రమం చేపట్టామని జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్ మహేందర్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండలం పాల్వంచ గ్రామానికి చెందిన పులి మల్లేషం తన స్వంత భూమి అగు సర్వే 235/అ గల దానిలో పత్తి చేను వేసినని, మా గ్రామానికే చెందిన కొందరు వ్యక్తులు ఈ నెల 11వ తేదిన ఉదయం 08.30 గంటలకు ఎడ్ల గుంటుకతో మా పత్తి చేనును దున్ని వేసినారని, అడిగితే నిన్ను నీ కుటుంబాన్ని చంపేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశాడు. పత్తి చేను ధ్వంసం వల్ల అయి లక్ష రూపాయల నష్టం అయిందని వాపోయారు. మాకు నష్టం కలిగించి మమల్ని చంపుతామని బెదిరించిన వారి పై చట్టపరమైన చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయాలని అల్లాదుర్గం సి.ఐని ఆదేశించారు. మెదక్ పట్టణానికి చెందిన మ్యాదరి రమ యాదగిరి అనే వ్యక్తి ఈ నెల 9వ తేదిన గడ్డపారతో తన ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లో ఉన్న టీవిని పగలకొట్టాడని అడిగితే తన పై దాడికి వస్తున్నాడని, అతనిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని మెదక్ పట్టణ సి.ఐని ఆదేశించారు.

మొహరం పండుగను సామరస్యంగా చేసుకోవాలి

నవతెలంగాణ-నార్సింగి

మొహరం పండుగ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ మాణిక్ ప్రభు ఆధ్వర్యంలో శాంతి పరిరక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వ మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాణిక్ ప్రభు మత పెద్దలు మాట్లాడుతూ మొహర్రం పండుగ అన్ని మతాల వారు కలిసి చేసుకునే పండుగ అన్నారు. మండలం ఏర్పాటు అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదని, అన్ని మతాల వారి సహకారం వల్లనే ఇది సాధ్యపడింది పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా పండుగ మత సామరస్యంగా కలిసి మెలసి శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, సిద్దా గౌడ్, స్వామి గౌడ్, ముర్తుజా, లాయఖ్ పాషా, ముజీబ్, ఏశబోయిన యాదగిరి యాదవ్, తలారి సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్ పోచయ్య, బాలరాజు గౌడ్, రమేష్, ఆనంద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పండుగలను ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అన్నారు. సోమవారం పెద్ద శంకరం పేటలోని పోలీస్ స్టేషన్లో మొహరం పండుగ సందర్భంగా నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మొహరం పండుగను అందరూ కలిసి ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, హిందూ, ముస్లిం పెద్దలు, సుభాష్ గౌడ్, భాను గౌడ్, యాదుల్ సలీం, మొక్రం జావిద్ , ముల్తాని ముక్తార్, నదీమ్ బాబాజాని తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సోమవారం స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మొహర్రం పండుగను గ్రామస్తులందరూ శాంతి వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఏకాదశి, మొహర్రం పండుగ ఒకేరోజు వస్తున్నందున ఎలాంటి అల్లర్లకు, తావివ్వకుండా ప్రశాంతంగా జరుపుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- దుబ్బాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కి వినతి

నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్ లి



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో దుబ్బాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో దుబ్బాక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెక్కపల్లి రాజమల్లు, జర్నలిస్టులు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరామన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వనం రమేష్, జర్నలిస్టులు ఇస్తారి, గాళ్ళ ఎల్లం, కొక్కడగల్ల స్వామి, భాస్కర్ రెడ్డి, కుర్ర సుధాకర్, గట్టు ప్రసాద్ తదితరులు ఉన్నారు

మున్సిపల్ కార్మికులను పరామర్శించిన సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ, 12వ వార్డులలో గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్మికులు గుస్క యాదగిరి, భూమిగారి మల్లేశం విదుల్లో భాగంగా గడ్డి మందు స్ప్రే చేస్తుండగా సొమ్మసిల్లిన భూమిగారి మల్లేశంను, కాలుకు విషపు పురుగు కాటు వేసిన యాదగిరిని సోమవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, చేర్యాల పట్టణ కన్వీనర్ రాళ్లబండి భాస్కర్ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు.

ప్రజావాణి దరఖాస్తులో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

నవ తెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్





సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు పరిష్కరించుకొ వడానికి అర్జిదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)కి అర్జి పెట్టుకు న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ మాట్లాడుతూ ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం సామాన్యులకు అందుబాటులో వుండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఓక చక్కని వేదిక. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకంతో కార్యాలయంకి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత అర్జిలు ఎక్కువగా వచ్చాయని, భూ సమస్య, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 66 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ -నంగునూరు



సోమవారం నంగునూరు మండలం నంగునూరు, నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 జీపీఏ, బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కృషి ఫలితంగా రాష్ట్ర స్థాయిలో 10వ తరగతి ఫలితాల్లో సిద్దిపేట నియోజకవర్గం మొదటి స్థానం సాధించిందని బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అన్నారు. పదవ తరగతి ఫలితాలలో అద్భుతమైన ఉత్తీర్ణత సాధించి బాసర ట్రిపుల్ ఐటీ సీటు సంపాదించినటువంటి 34 మంది విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు గోవిందారం రవి, నాయకులు పుప్పాల నారాయణ, రంగు రాజు, డాక్టర్ వెంకన్న, ఆకుబత్తిని రాము తదితరులు పాల్గొన్నారు.

ఛాంపియన్ షిప్‌లో సిద్దిపేట విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన

- జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్

నవ తెలంగాణ - సిద్దిపేట

ఆదివారం బీహెచ్ఈఎల్ బాలాజీ గార్డెన్‌లో జరిగిన 13వ ఉమ్మడి మెదక్ జిల్లా తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో సిద్దిపేట జిల్లా తైక్వాండో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన ఇచ్చారని జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ క్యాడెట్ విభాగంలో విజయ్ గోల్డ్ మెడల్, జె ప్రణవి, సిహెచ్ అమేశ్వర్ సిల్వర్ మెడల్, డి ఆహ్లాదిక, ఎం బిందు, ఎం పునీత్ రెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించినట్టు తెలిపారు. జూనియర్ విభాగంలో పృథ్వీ రాజ్ బ్రాంజ్ మెడల్ సాధించారని, మెడల్స్ సాధించిన విద్యార్థులను జిల్లా తైక్వాండో గౌరవ అధ్యక్షులు వేలేటి రాధాకృష్ణ శర్మ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పి రామ్మోహన్, డీవైఎస్ఓ నాగేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు పాల సాయిరాం అభినందించారని తెలిపారు.

అమ్మ మాట..అంగన్వాడీ బాట

నవతెలంగాణ-బెజ్జంకి



బెజ్జంకి మండల పరిధిలోని గూడెం గ్రామంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరోజన ఆధ్వర్యంలో అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం సోమవారం నిర్వహించారు.చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ప్రధానోపాధ్యాయుడు షాబుద్దీన్, ఉపాధ్యాయుడు రమణ రెడ్డి, గ్రామస్తులు హాజరయ్యారు.

ఆశ్రమంలో 93వ ఆశాడి ఉత్సవాలు

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని బావానం దపూర్ లో గల పాండురంగ రుక్మిణి ఆలయంలో 93 ఆశాడి ఉత్సవాలను గత మూడు రోజు లుగా నిర్వహకులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సోమ వారం భవాని రామలిం గేశ్వర స్వామికి శత రుద్రాభిషేకం నిర్వహించారు. నల్లకుంట రామాలయం నుంచి వచ్చిన భక్తుల చేత ఉదయం 6 గంటల నుంచి సాయంకాలం 6 గంటల వరకు హరే రామ నామ భజన సంకీర్తన చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు అప్పాల సత్యనారాయణ శర్మ, అప్పాల విఠల శర్మ, అప్పాల రసరాజ శర్మ, అప్పాల మాధవ శర్మ ,రాధపతి శర్మ , శివ కుమార్ శర్మ బావానంద శర్మ, శ్రీధర్ శర్మ, కార్తీక్ శర్మ శశి పంతులు, భక్తులు, తదితరులున్నారు.

రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఉమ్మర్

నవతెలంగాణ- గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఉమ్మర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రుణమాఫీ సోయి లేదన్నారు. పేపర్ కు మాత్రమే ప్రచారం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ నాలుగు వేల రూపాయలు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు పెంచలేదన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం వస్తున్న 2 వేల పెన్షన్ కూడా నెలనెలకు వేయడం లేదని అన్నారు. మహిళలకు సరిపోను బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ పై వివక్ష చూపుతుందని అన్నారు. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ బస్టాండులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీతకి ఘన సన్మానం

నవ తెలంగాణ - సిద్దిపేట



గజ్వేల్ లో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకి భక్తిరత్న జాతీయ పురస్కారం వచ్చిన శుభ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం శ్రీరామభక్త బృందం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరామ భక్త బృందం మాట్లాడుతూ శ్రీరామ తారక మంత్రాన్ని గత 25 ఏండ్ల నుంచి నిర్విరామంగా లక్షల మంది భక్తులచే లిఖింప జేయడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన సాహితి సంస్థ వారు భక్తిరత్న జాతీయ పురస్కారంతో ఘనంగా సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ బృందం ప్రతినిధులు తంగళ్లపల్లి నరేష్, అయిత శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటలు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి

- గోదావరి నీటితో తపస్ పల్లి రిజర్వాయర్ నింపాలి
- రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరి
- పట్టించుకోకుంటే రైతులను ఏకం చేసి ఉద్యమిస్తాం
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ - కొమురవెల్లి

గోదావరి నీటితో తపాస్ పల్లి రిజర్వాయర్‌ను నింపి కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కార్యకర్తలతో కలిసి పార్టీ ఆఫీస్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో లక్ష్మీనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తపస్‌పల్లి రిజర్వాయర్‌ను నింపితే మద్దూరు, చేర్యాల, దూల్మిట్ట, కొమురవెల్లి మండలాల రైతులకు సాగు నీటి సౌకర్యం ఉంటుందని తెలిపారు. వేలాది ఎకరాల్లో వరి నార్లు పోసుకున్న రైతులకు వర్షాలు లేక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నీటితో కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకునే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వెంటనే గోదావరి నీటితో రిజర్వాయర్‌ను నింపి చెరువుల్లోకి నీటిని వదలాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నాలుగు మండలాల రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం లేవనెత్తుతామని అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తాడూరీ రవీందర్, అత్తిని శారద, బండ కింద అరుణ్ కుమార్, మండల నాయకులు తేలు ఇస్తారి, వుల్లంపల్లి సాయిలు, తడకపెల్లి శ్రీనివాస్, బక్కిల్లి బాలకిషన్, దాసరి చక్రపాణి, ఆరుట్ల రవీందర్, కానుగుల రాజు, సార్ల యాదయ్య, నీల బిక్షపతి, నరెడ్ల నరసవ్వ, తాడూరి భరత్, సత్తయ్య, చంద్రారెడ్డి, దయానంద్ ,నూకల శ్రీనివాస్, దాసరి బాలస్వామి, చేర్ల శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



భూదాన్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- పట్టా పాస్ బుక్ వెంటనే రద్దు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కాముని గోపాలస్వామి

నవ తెలంగాణ- సిద్దిపట కలెక్టరేట్



సిద్దిపేట జిల్లాలో చేర్యాల మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి భూదాన్ భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని సొంతంగా అనుభవిసు న్నాడని వారు తెలిపారు. భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సీపీఐ(ఎం) పార్టీలో జిల్లా బృందం సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేశారు. చేర్యాల రెవెన్యూ శివారులో గల 1030 సర్వే నంబర్‌లో ఏడెకరాల ఒక గుంట భూదాన్ భూమిని రెవిన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లను లోబర్చుకొని అక్రమంగా పట్టా చేయించుకోన్నారని తెలిపారు. నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూదాన్ భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని పేదలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం అక్రమంగా పట్టా చేయించుకున్న భూదాన్ భూమి పట్టాను వెంటనే రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. బృందంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, కాముని గోపాలస్వామి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సీపీఐ(ఎం)నాయకులు బోయిని మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, కొండం సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు వెంటనే మర్మత్తులు చేయాలి

- కోట మైసమ్మ రోడ్డు వెంటనే పూర్తి చేయాలి
- పట్టణంలో సీసీ రోడ్లు వేయించాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రంగారెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు మండలంలో చాలా గ్రామాల్లో గుంతలు పడ్డ రోడ్లు ఉన్నాయని వాటిని వెంటనే మర్మత్తులు చేసి, పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సందటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం మూలంగా గజ్వేల్‌లో కోట మైసమ్మ రోడ్డు పూర్తి కాలేదని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద మురికి కాలువ నిండి అనేక ఇబ్బందులు అవుతున్నాయని, దీంతో మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల న్నారు. అంతేకాకుండా మున్సిపల్ పరిధిలోని అనేక వార్డుల్లో సీసీ రోడ్లు లేవని వెంటనే మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడం తప్ప ఎక్కడ బురద అక్కడనే ఉందని ఆయన విమర్శించారు. ఇందిరా పార్క్ నుంచి ఢిల్లీ వాలా హోటల్ వరకు రోడ్డు పనులు మురికి కాలుల పనులు పూర్తి చేసినప్పటికీ అక్కడి నుంచి కోట మైసమ్మ వరకు మురికి నీరు పోవటానికి కాలువ లేదని దీని ద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

మండలంలో ఎమ్మెల్యే పర్యటన

- పారదర్శకంగా సహాయం అందజేత
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

నవతెలంగాణ-బెజ్జంకి



గత ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో అక్రమాలకూ తావించిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ ద్వార దరఖాస్తులు స్వీకరించి పారదర్శకంగా సీఎం రిలీఫ్ ఫండ్ సహాయమందజేస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో కలిసి రూ.6.6 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.అంతకుముందు ముత్తన్నపేట గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్మించిన నూతన వంట గదిని ప్రారంభించారు.అనంతరం వన మహోత్సవంలో ఆదర్శ విద్యాలయ సిబ్బందితో కలిసి మొక్కను నాటారు. మండల ప్రత్యేకాధికారి మల్లేశం, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మప్ప, సూపరిండెంట్ అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, మండల మహిళాధ్యక్షురాలు కనగండ్ల జ్యోతి, పులి క్రిష్ణ, పోతిరెడ్డి మధు సూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ద్యావనపల్లి శ్రీనివాస్, అయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మురుగు నీరును తక్షణమే తరలించాలి:ఎమ్మెల్యే

మండల కేంద్రంలో జననవాసాల మధ్య నిల్వ ఉన్న మురుగు నీరును తరలించేల ఏర్పాట్లు పూర్తి చేసి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తహసీల్దార్, ఎంపీడీఓను ఆదేశించారు.ప్రభుత్వ భూమిని అక్రమించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలకు ఉపేక్షించవద్దని అధికారులను హెచ్చరించారు.

ప్రభుత్వాలను కూల్చిన ఘన చరిత్ర బీజేపీదే

- రాష్ట్రంలో ఫిరాయింపులకు ఆజ్యం పోసింది కేసీఆర్
- త్వరలోనే రూ 2 లక్షల పంట రుణమాఫీ
- మహిళా కాంగ్రెస్ నేత పూడెం సారిక శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ -గజ్వేల్



దేశంలో పది కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చిన ఘన చరిత్ర బీజేపీ ప్రభుత్వాం, ప్రధాని మోడీదేనని, ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదని, పట్టణ మహిళా కాంగ్రెస్ నేత పూడెం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆమె స్థానిక మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరుతుండగా, జీర్ణించుకోలేని ఆయా పార్టీల నేతలు విమర్శలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. అయితే ముందుగా తెలంగాణలో ఫిరాయింపులకు ఆజ్యం పోసింది అప్పటి సీఎం కేసీఆర్ కాగా, ప్రస్తుతం ఎమ్మెల్యేల హక్కులు, ప్రోటోకాల్ పేరిట గగ్గోలు పెడుతుండటం సిగ్గుచేటని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులకు విలువ ఉండేది కాదని, ప్రోటోకాల్ అంశంపై స్పీకర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుండగా, రైతులు ఎదురుచూస్తున్న రూ.2 లక్షల పంట రుణమాఫీ సైతం త్వరలోనే అన్నదాతలకు వర్తింపజేయనున్నట్టు చెప్పారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా తదితర పథకాల అమలుతో పేదలు సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఈ నెలాఖరులో వివిధ పథకాల కింద అర్హులైన పేదలను గుర్తించి ఆర్థికంగా లబ్ది చేకూర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

సూక్ష్మరాతి పనిముట్లు లభ్యం

నవతెలంగాణ -నంగునూరు



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలో నంగునూరుకీ చెందిన ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ సూక్ష్మరాతి పనిముట్లను గుర్తించాడు. గత కొన్ని ఏండ్లుగా గ్రామంలో పరిశోధనలు చేస్తున్న ఆయన కొత్తరాతి యుగం నాటి రాతి గొడ్డళ్ళు, శాతవాహనుల కాలం నాటి టెర్రకోట బొమ్మలు, పూసలు, దేవత విగ్రహలు ఎన్నో గుర్తించాడు. ఇప్పుడు కొత్తగా గ్రామానికి దక్షిణం వైపున ఉన్న జోకిరమ్మ బండ మీద సూక్ష్మరాతి పరికరాలు (మైక్రోలిథిక్ టూల్స్) గుర్తించాడు. ఇవి చిన్న రాతి పనిముట్లు, ఇందులో కొన్ని ఒక సెంటీమీటర్ పొడవు ఉండగా మరికొన్ని అంతకంటే చిన్నవిగా ఉన్నాయని చెప్పారు. వీటిలో బ్లేడు, బాణం మూలికి లాంటి పరికరాలు ఉన్నాయని తెలిపారు. క్వార్ట్జ్, చెర్ట్, చాల్కోడ్, జాస్పర్, చెకుముకి వంటి రాళ్ళతో ఇవి తయారు చేయబడ్డాయని పేర్కొన్నారు. వీటి వయస్సు క్రీ.పూ. 8వేల ఏళ్ళ నుంచి 3వేల ఏళ్ళ కాలానికి చెందినవని వీటిని బట్టి కొన్ని వేల ఏండ్ల క్రితమే ఈ బండ మానవ ఆవాసంగా ఉండేదని తెలిపారు.

మున్సిపల్‌లోని సమస్యల పరిష్కారం కోసం చర్యలు

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్యతో కలిసి పలు వార్డుల్లో పర్యటించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం కృషి చేయాలని ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.డంప్ యార్డ్ ఆవరణలో హరితహారంలో భాగంగా చెట్లను, పూల మొక్కలను నాటుతున్న మొక్కలను కాపాడుకుని బాధ్యత మనదే అని తగు సూచనలు చేశామన్నారు. అలాగే అక్కడ జరుగుతున్న లెగిసి వేస్ట్ పనులను పరిశీలించామన్నారు. తడి చెత్త పొడి చెత్తను పరిశీలించి తీసుకోవాల్సిన అన్ని చర్యలపై సూచనలు చేశామని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులోని సంగుపల్లిలో మురికి కాల్వ సమస్యను పరిశీలించి వెంటనే తగు మరమ్మత్తుల కై మున్సిపల్ కమిషనర్ ను, మున్సిపల్ ఏఈకు ఆదేశించామని తెలిపారు.వారి వెంట స్థానిక 6 వ వార్డ్ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ మున్సిపల్ కమిషనర్ జి నర్సయ్య, ఏ ఈ శ్రీధర్ రెడ్డి, వార్డ్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీఎంని విమర్శించే స్థాయి బీజేపీకి లేదు

- మండల కాంగ్రెస్ నాయకులు కన్నా యాదవ్

నవతెలంగాణ- గజ్వేల్



ప్రజా సంక్షేమం కోసం నిరంతరంగా 8 నెలలుగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి బీజేపీ నాయకులకు లేదని గజ్వేల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నా యాదవ్ అన్నారు. సోమవారం గజ్వేల్ లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ నాయకత్వం ఎమ్మెల్యేలను చేర్చుకోలేదా, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. ప్రతి నియోజకవర్గం అభివృద్ధి కావాలని లక్ష్యంతోనే ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. బీజేపీ నాయకులకు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో అనేక తప్పిదాల వల్ల గజ్వేల్ అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అనేక వార్డుల్లో బురద రోడ్లు ఉన్నాయని వాటిని ఎందుకు పరిష్కరించలేదని అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో రానున్న కాలంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో సీసీ రోడ్లు, మురికే కాల్వల నిర్మాణం చేపడతామన్నారు. త్వరలోనే రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, పెన్షన్ పెంచుతామన్నారు.గజ్వేల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేయాలన్నారు.

రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

- జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు పాదయాత్ర
- ప్రజావాణిలో దరఖాస్తు అందించిన గ్రామస్తులు

నవ తెలంగాణ- మిరుదొడ్డి



రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలో నిలిపి అర్ధంతరంగా వదిలేయడంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో వెంటనే రోడ్డు పనుల పూర్తి చేయాలని గ్రామస్తులు జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు పాదయాత్ర చేపట్టారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామం నుంచి గుడికందుల గ్రామం వరకు ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతులకు ఏడాది క్రితం పనులు చేశారన్నారు. రోడ్డు పనులు ప్రారంభించి ఏళ్లు గడిచిన పనులు అర్ధాంతరంగానే నిలిచిపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకోంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో నేడు గ్రామ జేఏసీ ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు పనులను పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు బాల కిష్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు హైమద్, ప్రసాద్ , శ్రీనివాస్ రాజు నాగా రాజు ప్రవీణ్ తో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్

నవతెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట పట్టణంలో రంగదాంపల్లి వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాల స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మూడో వార్డ్ కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల రెడ్డి హజరై వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితహ, మనం చెట్లను నరికి వేయకుండా కాపాడినప్పుడే చెట్లు మనకు సకాలంలో వర్షాలు కురవడానికి, స్వచ్ఛమైన ప్రాణవాయువు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్క విద్యార్థి తన ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు శ్రీవిద్య శ్రీధర్, ఏజీఎం మధు, కోఆర్డినేటర్ రాంబాబులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాము, డీన్ రాకేష్, ఎస్ బ్యాచ్ ఇంచార్జ్ హనుమాన్, సి ఇన్చార్జి నరేష్, ప్రైమరీ కోఆర్డినేటర్ మహాలక్ష్మీ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సరిత, ప్రైమరీ ఇన్చార్జి రమాదేవి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి శివగంగా, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోవాలి

- లింగాల సురేష్

నవతెలంగాణ -ములుగు



సిద్దిపేట జిల్లాలోని ములుగు మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో ఉన్న ఆర్‌వీఎం కాలేజీ, జిల్లా కేంద్రంలోని సురభి మెడికల్ కాలేజీ ఈ రెండు విద్యాసంస్థల పైన తగు చర్య తీసుకొని, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ధర్మ స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి లింగాల సురేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌వీఎం కాలేజీలో విద్యార్థులను మానసికంగా వేధిస్తూ విద్యార్థినిలను లోబరుచు కునే ప్రయత్నం బోధకు లు చేస్తున్నారని, అదేవి ధంగా సురభి మెడికల్ కాలేజీలో హాస్టల్ విద్యా ర్థులకు సరైన భోజనం పెట్టడం లేదన్నారు. మెనూ కూడా పాటిం చడం లేదన్నా రు.కావున ఆ విద్యసం స్థల పై చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సోమవారం ప్రకటించారు. జిల్లా నూతన అధ్యక్షులుగా కంకటి నవీన్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తొగుట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఏనుగుల సాయికిరణ్, సిద్దిపేట జిల్లా బీసీ యువజన విభాగం అధ్యక్షులుగా భార్గవ్ గౌడ్, ఉపాధ్యక్షులు గా వల్లపు పవన్, ప్రధాన కార్యదర్శిగా నరేందర్ గౌడ్, కార్యదర్శిగా తాళ్లపల్లి సురేష్ లని నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం పోరాడుతామని, అండగా ఉంటామని, అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

అండర్ 17 ఫుట్‌బాల్ గర్ల్స్ క్రీడాకారుల ఎంపికలు



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 గర్ల్స్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారుల ఎంపికల క్యాంప్ సోమవారం సిద్దిపేట ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి దాదాపు 74 మంది క్రీడాకారులు ఇందులో భాగస్వామ్యం అవుతున్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు జులై 29వ తేదీ వరకు సిద్దిపేట జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొననున్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన 30 మంది క్రీడాకారులను ఆగష్టు 1వ తేదీన కర్ణాటక లో జరిగే జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారని సిద్దిపేట అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ నవాబ్ తెలిపారు.

అంగన్వాడీలో చిన్నారులకు పౌష్టికాహారం



నవతెలంగాణ- రాయపోల్

చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నామని, బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని పిల్లలు బడికి పెద్దలు పనికి వెళ్లాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు గ్రామంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారన్నారు. చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేస్తున్నామన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు.ఐదు ఏండ్లలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు గౌరవం లభిస్తాయని బాల్య దశ నుంచే పిల్లలకు విద్య, వినయం, క్రమశిక్షణ వంటివి నేర్పించాలని అప్పుడే పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుప్రియాల్ అంగన్వాడీ టీచర్లు మహమ్మద్ సుల్తాన, మంజుల, సువర్ణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆయాలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్



నవతెలంగాణ- రాయపోల్

యాదగిరిగుట్టలో ఈ నెల 19వ తేదీన నిర్వహించే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికై యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని లక్కీ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 19వ తేదీన 11:00 గంటలకు రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మాదిగల ఓట్లపై నరేంద్ర మోడీకి ఉన్న ప్రేమ మాదిగల న్యాయమైన ఎస్సీ వర్గీకరణ చేసే విషయంలో మాత్రం లేదన్నారు. కాబట్టి మాదిగల చిరకాల కోరికైనా ఎస్సీ వర్గీకరణ చేయకుండా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం జరిగే రాష్ట్ర మహా సదస్సును మాదిగ, మాదిగ ఉప కలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనిజయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

తహశీల్దార్ పై విచారణ జరిపి న్యాయం చేయాలి



నవ తెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో గ్రామం చంచల చెరువుపల్లి మండల్ కోహెడ సిద్దిపేట జిల్లా చెందిన జేరిపోతుల కనకవ్వ భర్త కొమురయ్య తన సొంత భూమి మార్పిడి చేశారంటూ రిజిస్ట్రేషన్ చేసిన తాహసీల్దార్ పై విచారణ చేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు చేసినారు.కోహెడ మండల్ రెవెన్యూ శివారులో 971/10 సర్వే నంబర్, 10 గుంటల భూమిని 1993-1994 ఏడాదిలో (సీపీఎస్) భూమి కొనుగోలు పథకం కింద ప్రభుత్వం నాకు ఇచ్చింది. నాకు ఉండవలసిన నెంబర్ కాకుండా సర్వే నంబర్ బుక్కులో కొత్త సర్వే నంబర్ 974/3, 1-15 గుంటల భూమిని నమోదు చేశారు. నాకు తెలియకుండానే కోహెడ తాహసీల్దార్ 971/10 సర్వే నంబర్‌లోని భూమిని కాచాపూర్ గ్రామానికి చెందిన జేరిపోతుల రాజు అను వ్యక్తి తండ్రి కొమరయ్య, మదావత్ నాగేందర్ నాయక్‌కు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేసినారు. దీనిపై తగు విచారణ చేసి కోహెడ తాహసీల్దార్ పై చర్యలు తీసుకొని నాకు ఉండవలసిన 971/4 సర్వే నంబర్లో 10 గుంటల భూమిని నాకు తిరిగి రికార్డులో సరి చేయాలని జిల్లా కలెక్టర్‌కు అర్జించుకుంటున్నారు. అనంతరం మద్దతుగా కలెక్టర్ కార్యాలయం ఎదుట కోహెడ మండలం గ్రామం చంచల్ చెరువుపల్లి దళితుల ధర్నా చేశారు.

అంగరంగ వైభవంగా మహా రుద్రాభిషేకం

తొలి పార్థివ లింగ ప్రతిష్టాపన
కొడకండ్ల శ్రీరామ శరన్ శర్మ గురూజీ.
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



నవతెలంగాణ- రాయపోల్

సోమవారం మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి మధ్యలో ఉన్న కైలాసపురంలో శ్రీ గురుదత్త పీఠం ఆధ్వర్యంలో మహాదేవుడికి అరుణాచలేశ్వర ప్రధాన అర్చకుల ఉదయం గోపూజ, గణపతి పూజ, మహదేవుడికి రుద్రాభిషేకం, రుద్ర హెూమం, తొలి పార్థివ లింగ ప్రతిష్టాపన, అనంతరం కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, హాజరై స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మహా దేవుడిని ప్రార్థించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట గాజులపల్లి తాజా మాజీ సర్పంచ్‌లు పూజిత వెంకటరెడ్డి, అప్పవారు శ్రీనివాస్, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి ,పడాల మల్లేశం,భూపతిరావు, బండారు లాలు, సంపత్ రెడ్డి, దొమ్మట, గాజులపల్లి గ్రామ అధ్యక్షులు స్వామి, కనక రెడ్డి, మహేష్, మహమ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

రోస్టర్‌తో అంది వచ్చి చేజారిన పదోన్నతులు

- మనోవేదనలో ఉపాధ్యాయులు
- అధికారుల చుట్టూ తిరుగుతున్న ఉపాధ్యాయులు



నవ తెలంగాణ - సిద్దిపేట

ఉపాధ్యాయులు వారంతా గ్రేడ్ -2 భాషాపండితులు, పీఈటీలు తాజా పదోన్నతుల్లో వారికి ప్రమోషన్ వస్తుందని ఎన్నో కలలు కన్నారు. పదోన్నతుల కోసం నిర్వహించిన సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. క్యూలైన్లలో నిలబడి వెరిఫికేషన్ చేయించుకున్నారు. ఏకంగా పదోన్నతులు పొందిన తర్వాత ఎక్కడ పోస్టింగ్ కావాలో తెలిపేందుకు వెబ్ ఆప్షన్లు సైతం ఇచ్చారు. కానీ ఏం జరిగిందో తెలియదు తీరా చూస్తే వారికి పదోన్నతి దక్కలేదు.రోస్టర్‌తో అంది వచ్చి చేజారిన పదోన్నతులు అన్నట్టు అయింది. ఇలాంటి వారు రాష్ట్రంలో 700 మంది వరకు ఉంటారని ఉపాధ్యాయ సంఘాలంటున్నాయి. తమ తోటి వారికి పదోన్నతులు దక్కడం. తమకు దక్కకపోవడంతో వారిప్పుడు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు. అధికారుల తీరుతో అందివచ్చిన పదోన్నతి ఆఖరు నిమిషంలో చేజారిందని వాపోతున్నారు.టీచర్ల పదోన్నతుల్లో భాగంగా రేవంత్‌రెడ్డి సర్కారు పలువురు గ్రేడ్ -2 భాషాపండితులకు, పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్స్ (భాషలు)గా, పీడీలుగా పదోన్నతులు కల్పించింది. పదివేల మందికి పైగా పదోన్నతులు లభించగా, మరికొంత మందికి మాత్రం పదోన్నతులు లభించక, వస్తాయనుకున్న వారి ఆశలు అడియాసలయ్యాయి. రోస్టర్ విధానాన్ని పాటించడంతో ఏకంగా 700 మంది భాషాపండితులకు, పీఈటీలకు పదోన్నతులు దూరమయ్యాయి. దీంతో సదరు గ్రేడ్ -2 భాషాపండితులు, పీఈటీలు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కొంత మందికి పదోన్నతి కల్పిచడం, తమకు కల్పించకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పోస్టులున్నా తమకు పదోన్నతులు ఎందుకు కల్పించడంలేదని ప్రశ్నిస్తున్నారు. అయితే రోస్టర్ విధానం పేరుతో కొంత మందికి పదోన్నతులిచ్చి, మరికొంత మందిని విద్యాశాఖ పక్కనపెట్టినట్టు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిన పోస్టులన్నింటిని నింపినట్లయితే రాష్ట్రంలోని భాషాపండితులందరికి పదోన్నతి లభించేదే. ముందుగా అలాగే భావించారు. కానీ తీరా వెబ్ ఆప్షన్స్ పెట్టుకున్న తర్వాత చివరి నిమిషంలో రోస్టర్ విధానాన్ని పాటించడం వలన అందరికి పదోన్నతులు అందకుండా పోయాయి. గత ప్రభుత్వం ఆలోచన లేకుండా తెచ్చిన 317 ఉత్తర్వుల వలన అన్ని జిల్లాల్లో ఉండాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య సరిగా లేకుండా పోయింది. అంతే కాక రంగారెడ్డి లాంటి జిల్లాల్లో అడ్డగోలుగా ఇపాధ్యాయులను తీసుకుని రావడం వలన అక్కడ ఉండాల్సిన వారికన్నా ఎక్కువ మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అంతే కాకుండా 317 ఉత్తర్వుల వలన సీనియర్లు అంతా ఒకే జిల్లాకు పరిమితమయ్యారు. దాంతో కొన్ని జిల్లాలో 2017 ఉద్యోగంలో చేరిన వారికీ ప్రమోషన్ రాగా కొన్ని జిల్లాల్లో 2002 వారికి కూడా పదోన్నతి లభించలేదు. ఇక రోస్టర్ విధానం పదోన్నతులు అందకుండా కొంత మేరకు ప్రభావం చూపింది. ఆయా క్రమసంఖ్య ప్రకారం రిజర్వేషన్ అభ్యర్థులు అందుబాటులో లేనప్పుడు వాటిని ఓపెన్‌గా మర్చి పదోన్నతులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఉర్దూ పండిట్ లాంటి పోస్టులలో రిజర్వేషన్ వ్యక్తులు వచ్చే అవకాశమే లేదు. అయినా వాటిని బదలాయించలేదు. స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేసిన పండిత పోస్టులతో బాటు పదవీవిరమణ ద్వారా ఏర్పడిన క్లియర్ వేకెన్సీలను అన్నింటిని నింపకుండా చాల పోస్టులను బ్యాక్ లాగ్‌లుగా పెట్టడం వలన అర్హులు ఉన్నప్పటికీ అందరికి పదోన్నతులు లభించని వైనం కనబడుతుంది.ఇంతకాలంగా ఉన్నత పాఠశాలల్లో ఉన్నత తరగతులకు బోధిస్తూ వెట్టిచాకిరీ చేసిన వారి జీవితాల్లో పదోన్నతుల వెలుగులు ప్రసరిస్తాయని భావించిన వారికి అంధకారమే గతి అయింది. ఖమ్మం జిల్లాలో 16 మంది హిందీపండితులు, 11 మంది తెలుగు పండితులకు పదోన్నతులు దక్కలేదు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐదుగురు తెలుగు, ఏడుగురు హిందీ పండితులకు ప్రమోషన్లు చేజారాయి. సిద్దిపేట జిల్లాలో 178 మంది హిందీ పండితులుంటే 154 మంది మాత్రమే పదోన్నతి దక్కగా, 24 మంది పదోన్నతికి దూరమయ్యారు. తెలుగులో 17 మందికి పదోన్నతులు దక్కలేదు. అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వ అధికారులు, మంత్రుల చుట్టూ ఉపాధ్యాయులు తిరుగుతూ వినతి పత్రాలు అందిస్తున్నారు. ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి అర్హులందరికీ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

అందరికి పదోన్నతులు కల్పించాలి



చాలా మంది టీచర్లు పదోన్నతులు వస్తాయన్న ఆశతో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. తీరా ఈ పోస్టులను బ్యాక్‌లాగ్‌లో పెట్టడం అన్యాయం. ఇలా చేయడం వల్ల సబ్జెక్టు టీచర్ల కొరత తలెత్తుతుంది. బోధనలో ఇబ్బందులొస్తాయి. అధికారులు తక్షణమే మొత్తం మందికి పదోన్నతులు కల్పించాలి

.- ఎండీ అబ్దుల్లా, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

ప్రభుత్వం సమానపనికి సమానహెూదా కల్పించాలి



పదివేలకు పైగా పోస్టులను ఉన్నతీకరించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇంకా కొద్దిమంది మాత్రమే పదోన్నతి లభించక మిగిలిపోయి బాధలో ఉన్నారు. వారిపట్ల సానుభూతి వైఖరి ప్రదర్శించి అందరికి అవకాశం కల్పించాలి. సమాన పనికి సమాన హెూదా అన్న న్యాయపరమైన విధానాన్ని పాటించాలి. భాషాపరిరక్షణకు నాణ్యమైన బోధనను అందించడానికి అవకాశం కల్పించాలి.

-గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కురువని వర్షాలు..మొలకెత్తని విత్తనాలు



నవతెలంగాణ- గజ్వేల్

వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు మొలకెత్తడం లేదు. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆందోళన చెందుతున్నారు. వానలపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు వానదేవుడు కరుణిస్తలేడు.రైతులు మొదట కురిసిన అడపాదడప వర్షం చినుకులకు విత్తిన విత్తనాలు మొలకెత్తి ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో మొక్కలు వాడిపోతున్నాయి. భూమిలో తడి పూర్తిగా తగ్గిపోయింది. రైతుల పెట్టుబడులు పెట్టి ఆందోళన చెందుతున్నారు. నెల దాటిన వర్షాలు కురువకపోవడంతో ఎకరాల కొద్ది మొక్కజొన్న, పత్తి, కంది ఇతర పంటల సాగు చేసిన రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఎండలు ఏమాత్రం తగ్గడం లేదు.విత్తనాలు భూమిలోనే కుళ్లిపోయే పరిస్థితి ఉండటంతో వేలకు వేలు పెట్టుబడులు పెట్టిన రైతులు ఆవేదన చెందుతున్నారు. చిరు జల్లులు మినహా జిల్లా వ్యాప్తంగా నెల రోజులకు పైగా గజ్వేల్ ప్రాంతంలో వర్షాలు లేవు. ఫలితంగా పత్తి, మొక్కజొన్న, ఇతర పంటల సాగుకు విత్తనాలు నాటి ఇప్పుడు ఆవేదనలో మునిగిపోయారు. ఈ వానాకాలం సీజన్లో మొత్తం 5.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ప్రధానంగా పత్తి 1.80 లక్షల ఎకరాలు, వరి 3 లక్షల ఎకరాల్లో సాగవనుందని ప్రతిపాదించారు. కురిసిన తేలికపాటి వర్షాలకు విత్తనాలు వేశారు. ముందస్తుగా వేయటంతో ప్రస్తుతం వర్షాలు కురియకపోవటంతో దిగులు చెందుతున్నారు.ఇప్పటిదాకా జిల్లాలో సుమారుగా 75 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఒక్కో ఎకరాకు దాదాపు రూ.8 వేలు ఖర్చు చేసినట్టు అంచనా వేశారు. మొత్తంగా రూ.50 కోట్ల మేర పెట్టుబడులు పెట్టారు. ఇందులో అధికంగా పత్తి సాగుకే ఖర్చు చేశారు. పత్తి విత్తనాలకు వర్షాల్లేకుంటే కుళ్లిపోతాయి. మళ్లీ నాటుకోవాల్సి ఉంటుంది. బోరు, బిందలతో, తుంపర సేద్యం సదుపాయాలు ఉన్న కర్షకులు పత్తికి నీటి తడులు పెడుతున్నారు. చాలా మంది వాన కోసం ఎదురుచూస్తున్నారు. గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్లో పరిస్థితి దారుణంగా ఉందని చెప్పాలి. కొన్ని మండలాల్లో వర్షం కురిసినప్పటికీ విత్తనాలు నాటిన తర్వాత వర్షాలు పడలేదు. దీంతో భూమిలోనే విత్తిన విత్తనాలు, నాటిన మొక్క మొలవదు అని రైతులు ఆవేదన చెందుతున్నారు.గజ్వేల్, జగదేవ్‌పూర్, వర్గల్, మండలాల్లో రైతులు సాగు చేసిన పత్తి, మొక్కజొన్న మొక్కలు సగం కూడా మొలకలు రాలేదు. దాతర్పల్లికి చెందిన సత్తయ్య రెండు వారాల క్రితం పత్తి విత్తనాలు వేసినా మొలకలు రాలేదు. చేసేదేమీ లేక మొత్తం దున్నేసి వర్షాలొస్తే మరో సారి విత్తుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. వరి నాట్ల కోసం నారు వేసే మడులు సిద్ధం చేద్దామన్నా వర్షాలు లేకపోవటంతో అది కూడా ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేలలో తడి లేనప్పుడు విత్తనాలు వేయవద్దని, పూర్తిగా వర్షాలొచ్చిన తర్వాతే వేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. గజ్వేల్ సబ్ డివిజన్లో గజ్వేల్ 30.3 మిల్లీమీటర్ల, కొండపాక 90 మిల్లీమీటర్లు, రాయపోల్ 93 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అయినా పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని చెప్పాలి.

ఇప్పటివరకు సాగు చేసిన పంటలు

సిద్దిపేట జిల్లాలో పత్తి 52 వేల ఎకరాలు, వరి 10,500 వేల ఎకరాలు, మొక్కజొన్న 6,300 వేల ఎకరాలు, కంది 3,055 ఎకరాల్లో సాగు చేసుకున్నారు. సిద్దిపేట జిల్లాలో వర్షాల పరిస్థితి వస్తే ఒకపక్క ఒక మాదిరిగా, మరోపక్క సాధారణ మాదిరిగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు దిగులు చెందుతున్నారు.



వంటి మామిడి సైనిక్ స్కూల్‌పై చర్యలేవి..?

- పాఠశాల యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న జిల్లావిద్యాశాఖ అధికారులు
- పీడీఎస్‌యూ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్



నవతెలంగాణ -ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి గ్రామం సమీపంలో ఆర్‌వీఎం హాస్పిటల్ వద్ద ఉన్న వెరిటాస్ సైనిక్ స్కూల్ యాజమాన్యం సేవా దృక్పథంతో పాఠశాలను ఏర్పాటు చేశామని చెబుతూ ఇష్టారీతిగా ఫీజులను వసూలు చేస్తున్నారు ఇలాంటి స్కూల్ పై చర్యలు ఏవి అని పీడీఎస్‌యూ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేశారు.యాజమాన్యం స్కూల్‌కి పూర్తిస్థాయిలో విద్యాశాఖ అనుమతులు లేకుండా యుడైస్ నంబర్ రాకముందే అన్ని రకాల పర్మిషన్లు వచ్చాయని చెబుతూ, సీబీఎస్ఈ పరిమిషన్ లేకుండా ఉందని చెబుతూన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సైనిక్ స్కూల్ పేరిట రూ.లక్షలు వసూలు చేస్తూ మంచి పాఠశాలల్లో తమ పిల్లల్ని చదువుపించాలి అని ఉద్దేశం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాన్ని అవసరంగా మలుచుకొని రూ.లక్షలు వసూలు చేస్తున్నారు. ఈ వెరిటాస్ సైనిక్ స్కూల్ వాళ్ళు, ఇంకా పూర్తిస్థాయిలో పాఠశాల బిల్డింగు, ఆవరణ పూర్తి కాకముందుకే పాఠ్యాంశాలు ప్రారంభించారు. హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్తూ రూ.వేయిలు వసూలు చేస్తూ, నాణ్యతలేని భోజనాన్ని పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా హంగులు ఆరు బాటలకే పరిమితమైపోతున్న ఈ సైనిక్ స్కూల్ పాఠశాలలో చదివితే విద్యార్థులు సైనికులు అవ్వడం ఏమో గానీ కచ్చితంగా అనారోగ్యానికి గురవుతారని పీడీఎస్‌యూ వాళ్ళు ఆరోపించారు. అదేవిధంగా లంచాలకు మంచాలు వేస్తున్న జిల్లా విద్యాశాఖ యాజమాన్యం ఈ స్కూలు పైన వెంటనే చర్యలు తీసుకోకపోతే ఈ స్కూల్ పై విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ముందస్తుగా హెచ్చరిస్తున్నాము అని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీ కావడం సాధారణం



నవ తెలంగాణ -రాయపోల్ : ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమే వారి సర్వీసులో అనేక ప్రాంతాలలో పని చేయాల్సి వస్తుందని, వడ్డేపల్లి పాఠశాల నుంచి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి బదిలీ కావడం బాధాకరమని ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులులకు పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ వడ్డేపల్లి పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారని ఇప్పుడు ఉద్యోగ బదిలీలలో భాగంగా ఇక్కడి నుంచి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. వారు ఎక్కడ పని చేసిన విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, పని చేసే పాఠశాలలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నామన్నారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ వడ్డేపల్లి పాఠశాలతో విడదీయలేని అనుబంధం ఉందని ఉపాధ్యాయ బృందం అన్నదమ్ముల లాగా కలిసిమెలిసి పనిచేశామన్నారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. విద్యార్థులకు వినయ విధేయత కూడిన విద్యాబుద్ధులు చెప్పి వారి ఎదుగుదలకు కృషి చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా బదిలీలు తప్పనిసరి కాబట్టి వెళ్లడం తప్పడం లేదన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్, సుధాకర్, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, సుధాకర్ రెడ్డి, రజిని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యాసాగర్, నరేష్, సీఆర్పీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పీర్ల ఊరేగింపు







నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని చేబర్తి గ్రామంలో సోమవారం వీధులగుండా డప్పు చప్పుళ్లతో పీర్లను ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు దర్శించుకుని దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం పీర్ల మసీదు వద్ద ఆల్వా చుట్టు పీర్లు ఊరేగిస్తూ ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ పిల్లలు, పెద్దలు తేడా లేకుండా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదర్లు నహీం షరీఫ్, ఖాజాపాషా, సమీర్, గ్రామస్తులు, యువకులు, మహిళలు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మొహర్రం పండుగ సందర్భంగా మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా పీర్ల ఊరేగింపు సోమవారం నిర్వహించారు.పీర్ల ఊరేగింపులో మండల కేంద్రంలోని యువకులు ఉత్సహంగా పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని వివిధమైన గ్రామాల్లో పీర్ల పండుగ వేడుకలు కొనసాగుతున్నాయి. హిందూ, ముస్లింలు కలిసి చేసుకునే పీర్ల పండుగ అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. మండలంలోని నంగునూరు, హుస్నేన్ సాగర్, సిద్దన్నపేట,గట్లమల్యాల, ఖాత, రాంపూర్, మగ్దుంపూర్, పాలమాకుల తదితర గ్రామాల్లో వేడుకలు ప్రారంభమయ్యాయి. మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీ నిర్వాహకులు పండుగకు ముస్తాబు చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి మంచినీళ్ల బండ గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల మండల అధ్యక్షులు చేతుల మీదుగా లబ్ధిదారులకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు మేలు కలుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, పత్తిపాక త్రిమూర్తి, సూదుల సతీష్, మంచినీళ్లబండ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మారిన కోహిర్ రోడ్డు



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని తాం డూర్ నుంచి కోహిర్ నేషనల్ హైవే 65 రహ దారి వద్ద రోడ్లు అధ్వాన ంగా మారి.. వాహనదా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై గుంతల్లో నీళ్లు నిలిచి.. ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి.. రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.